ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 23, నవంబర్ 2022 16 పేజీలు



# మాధారంలో పోడు సర్వే గ్రామసభ రసాభాస

8లో...

- గ్రామపంచాయతీ కార్యాలయం గేటుకు తాళం
- అటవీశాఖ అధికారులు కావాలనే సర్వే చేయలేదు
- పోడుదారుల సర్వే గ్రామ సభలో నిరసన

# వేట కొడవళ్ల వేటుకు రేంజర్ బలి



- గొత్తికోయల దాడిలో అటవీశాఖ అధికారి మృతి
- హతమారుస్తామని ఆరునెలల క్రితమే హెచ్చరికలు
- ప్రాణ రక్షణ కోసం పోలీసుల సహకారం కోరిన ఎఫ్ఆర్ఓ
- గతంలోనూ మావోల నుంచి తృటిలో తప్పించుకున్న శ్రీనివాసరావు
- ఎఫ్ఆర్ఓపై దాడితో అప్రమత్తమైన పోలీసులు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ వినీత్, డీఎస్పీ వెంకటేశ్వరబాబు
- పోలీసుల అదుపులో నిందితులు
- నేడు ఈర్లపూడిలో శ్రీనివాసరావు అంత్యక్రియలు
- హాజరుకానున్న మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, పువ్వాడ

2 లో..

## రక్తసిక్తమైన పోడు పోరు

**చంద్రుగొండ, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం వలస గొత్తికోయల వేట కొడవళ్ల వేటుకు ఫారెస్టు ఆఫీసర్ చలమల శ్రీనివాసరావు (45) మృతి చెందిన సంఘటన సంచలనం సృష్టించింది. చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామ పంచాయతీ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న ఎర్రబోడు గ్రామంలో నివసిస్తున్న ఛత్తీసేగఢ్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన గొత్తికోయల అడవిలో నివాస గృహాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్లాంటేషన్‌లో గొత్తికోయలు పశువులను మేపుతున్నారన్న సమాచారం మేరకు రోజు మాదిరిగానే విధి నిర్వహణలో పోకలగూడెం పరిధిలో అడవిలో లేబర్ పనులు చేస్తున్న వారిని పరిశీలిస్తున్న రేంజర్‌కు బెండాలపాడు పరిధిలో వాచర్ భూక్యా రాములు పాలనంటేషన్‌లో పశువులు మేపుతున్నారన్న విషయాన్ని తెలిపాడు. దీంతో ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరావు సెక్షన్ ఆఫీసర్ రామారావుతో బైక్‌పై వెళ్లి బెండాలపాడు ప్లాంటేషన్‌కు చేరుకున్నారు., వెంటనే పశువులను వెళ్లగొట్టాలని చెప్పడంతో వాచర్ రాములు సెక్షన్ ఆఫీసర్ రామారావులు పశువులను బయటికి



## ఎఫ్ఆర్‌వో హత్యపై సీఎం కేసీఆర్ సీరియస్

- శ్రీనివాసరావు మృతి పట్ల సీఎం కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి
- కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి
- రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం
- ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను సహించం
- అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- అంత్యక్రియల్లో మంత్రులు పాల్గొనాలని సీఎం ఆదేశం

# అర్హులందరికీ పోడు పట్టాలు అందజేస్తాం

16లో...


కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

# ఏసీబీ వలకు చిక్కిన అవినీతి చేపకు రిమాండ్

- 2016 నుండి విధులు నిర్వహిస్తున్న ఏఈ
- ఒప్పంద కాంట్రాక్టర్లతో పనులు చేయించిన ఏఈ

2లో...

# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎంపీడిఓ సస్పెన్షన్

## ఇంచార్జి ఎంపీడిఓగా రామక్రిష్ణ



**ప్రభాతవార్త, చర్ల**
విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంపీడిఓ శంకర్‌ను జిల్లా కలెక్టర్

2లో...

# పామాయిల్ ఫ్యాక్టరీలో.. 2.5 మెగావాట్ల పవర్ ప్లాంట్

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**
అతి త్వరలో అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో 2.5 మెగావాట్ల క్యాపిటుజనరేషన్ పవర్‌ప్లాంట్‌ని స్థాపించేందుకు శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని, తెలంగాణా రాష్ట్ర నూనెగింజల సమాఖ్య ఛైర్మెన్ కంచర్ల. రామకృష్ణారెడ్డి వెల్లడించారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడుతూ, వచ్చే ఏడాదికల్లా ఈ యూనిట్‌ని కనిష్ఠంగా గంటకు 30 నుంచి గరిష్ఠంగా 60 టన్నుల గానుగ సామర్థ్యానికి పెంచబోతున్నామని,



అందువల్ల స్వయంశక్తి ( సెల్ఫ్‌పవర్‌జనరేషన్) అవసరమై ఉన్నందున, ఈ ప్లాంట్ అనివార్యమన్నారు. 2007 సంవత్సరంలో యూనిట్ నెలకొల్పినప్పటినుంచీ ఇది మాన్యువల్ మోడ్‌లోనే పనిచేస్తున్నదని, కాబట్టి అధునాతన సాంకేతిక హంగులతో

2లో...

- అశ్వారావుపేట యూనిట్ సామర్థ్యం 60 టన్నులకు పెంపు
- విజయ బ్రాండ్‌పై బియ్యం అమ్మకాలు
- కౌలు రైతుల కోసం ప్రత్యేక ఫ్రూట్‌కోడ్ విధానం
- గణనీయంగా పెరిగిన ఆయిల్ రికవరీ
- ప్రభాతవార్తతో ఆయిల్‌ఫెడ్ ఛైర్మెన్ కంచర్ల

# వేటకొడవళ్ల వేటుకు రేంజర్ బలి

తోలుతున్న క్రమంలో శ్రీనివాసరావు పశువులను చిత్రీకరిస్తున్న క్రమంలో అక్కడే ఉన్న ఇద్దరు గొత్తికోయలు వీడియోలు తీస్తున్నారంటూ శ్రీనివాసరావుపై కర్రతో దాడి చేయగా కిందపడ్డ శ్రీనివాసరావుపై వేటకొడవలితో విచక్షణా రహితంగా నరకడంతో ముఖంపై నుదుటిపై మెడ తెగడంతో అక్కడే శ్రీనివాసరావు కుప్పకూలిపోయాడు. ఆయన వెంట వెళ్లిన సెక్షన్ ఆఫీసర్ రామారావు అక్కడ నుంచి ప్రాణభయంతో పారిపోయి జరిగిన సంఘటనను పోలీసులకు అటు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఘటనా స్థలానికి అధికారులు చేరుకున్నారు. రక్తపు మడుగులో కొన ఊపిరితో ఉన్న శ్రీనివాసరావును స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరబాబు, సీఐ వసంతకుమార్,స్థానిక ఎస్సై విజయలక్ష్మి, శ్రీనివాసరావుపై దాడి వివరాలు తెలుసుకొని వెంటనే ఘటన జరిగిన ప్రదేశానికి చేరుకున్నారు. ఇదిలా ఉండగా శ్రీనివాసరావుకు మెరుగైన వైద్యం కోసం అంబులెన్సులో ఖమ్మం తరలించగా పరీక్షించిన వైద్యులు శ్రీనివాసరావు మృతి చెందినట్లు చెప్పారు. మండలంలో జరిగిన ఘటనపై జిల్లా ఎస్పీ వినీత్ చంద్రుగొండ చేరుకొని హత్య జరిగిన వివరాలు తెలుసుకొని ఎస్పీ వినీత్ కూడా ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. హత్యకు గురైన శ్రీనివాసరావు వెంట ఉన్న సెక్షన్ ఆఫీసర్ రామారావును హత్య జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అప్పటికే హత్యకి పాల్పడ్డ ఇరువురిని స్థానిక పోలీసులు స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం.

## ఎఫ్ఆర్వో ప్రాణం తీసిన గొత్తికోయలు

### చెప్పిన విధంగానే హత్య చేసిన వైనం

చంద్రుగొండ మండలంలోని మద్దుకూరు గ్రామం శివారు మంగళబోడు, బెండాలపాడు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న ఎర్రబోడు గ్రామంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన గొత్తికోయలు గత కొన్ని సంవత్సరాల క్రితం అడవుల్లో గృహాలు ఏర్పాటు చేసుకొని అడవులు నరుకుతూ సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో గత మూడు సంవత్సరాల క్రితం చంద్రుగొండ రేంజర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు తనదైన శైలితో అడవులను నరుకుతున్న వారిని కట్టడి చేస్తూ వారు కొట్టిన భూమిస్వాధీన పర్చుకుంటూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ప్లాంటేషన్ మొక్కలు నాటుతూ ఆ భూములను స్వాధీనం చేసుకుంటూ ఆక్రమణకు గురికాకుండా కాపాడుతున్న శ్రీనివాసరావుపై వలస గొత్తికోయలు కక్ష పెట్టుకున్నారు. దీనికి తోడు వారి కొన్ని సంఘాల వారు సహకారం తోడు అవడంతో వారికి బలం చేకూరింది. మీపై ఫారెస్టు అధికారులు దాడులు చేస్తే ప్రతిఘటించి మీరు భౌతిక దాడులు చేయండి అంటూ భరోసా ఇవ్వడంతో పోడు సాగు చేస్తున్న క్రమంలో ఫారెస్టు అధికారులకు వలస గొత్తికోయలకు పలుమార్లు కొట్లాటలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. రేంజర్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారిపై కేసులు పెట్టి వీరి వల్ల మా ఫారెస్టు అధికారులకు ప్రాణహాని ఉందని చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల వద్ద మొరపెట్టుకున్నట్లు సమాచారం. ఇదే క్రమంలో ఈ ఏడాది జూన్ 26న గొత్తికోయ మహిళలపై ఫారెస్టుఅధికారులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దాడులు చేసినట్లు అప్పట్లో వార్తలు కెక్కిన శ్రీనివాసరావుపై వలస గొత్తికోయలు సవాల్ చేస్తూ నీ ప్రాణం తీయడం ఖాయం ఎన్నాళ్లకైనా నిన్ను సంపడం తప్పదు అంటూ సవాల్ చేసినట్లు సిబ్బంది పలువురు తెలిపారు. గొత్తికోయలు



అన్నట్లుగానే మంగళవారం సెక్షన్ ఆఫీసర్‌తో వెళ్లిన ఎఫ్ఆర్వో శ్రీనివాసరావుపై అక్కడే ఉన్న ఇద్దరు గొత్తికోయలు పాత కక్షలు మనసులో పెట్టుకొని వేటకొడవళ్లతో శ్రీనివాసరావుపై విచక్షణా రహితంగా నరకడంతో శ్రీనివాసరావు రక్తపు మడుగులో కొన ఊపిరితో కొట్టుకుంటున్నారు. వైద్యం కోసం శ్రీనివాసరావునుఖమ్మం తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డైరెక్టర్లు తెలిపారు. శ్రీనివాసరావుతో పాటు ఇదే శాఖలో పనిచేస్తున్న మరికొంత మంది అధికారులపైదాడి జరిగే అవకాశం ఉన్నట్లు వార్తలు వినబడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వలస గొత్తికోయలను ఛత్తీస్‌గఢ్‌రాష్ట్రం వెళ్లగొట్టాలని రేంజర్ శ్రీనివాసరావు చివరి కోరికను అధికారులు నెరవేరుస్తారో లేదో వేచి చూడాలి మరి.

### మావోయిస్టుల టార్గెట్..

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో పనిచేస్తున్న కాలంలో ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావు మావోయిస్టులకు టార్గెట్‌గా మారినట్లు తెలుస్తుంది. గతంలో శ్రీనివాసరావు కోసం దళాలు రాగా ఆ సమయంలో వాచర్ ఉండడంతో మావోయిస్టులు అతనికి దేహశుద్ధి చేసి వెళ్లినట్లు సమాచారం.

### నేడు స్వగ్రామంలో అంత్యక్రియలు

ఎఫ్ఆర్ఓ స్వగ్రామమైన రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో బుధవారం శ్రీనివాసరావు అంత్యక్రియలు జరుగనున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ లాంఛనాలతో జరుగనున్న ఈ అంత్యక్రియలకు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, స్థానిక మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హాజరుకానున్నారు.

## ఎఫ్ఆర్వో హత్యపై సీఎంకేసీఆర్ సీరియస్...

**కొత్తగూడెం, నవంబర్ 22 - ప్రభాతవార్త:**

జిల్లాలోని చంద్రుగొండ మండల ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు మృతి చెందడం పట్ల సీఎం కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి సీఎం కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు దోషులకు కఠినంగా శిక్షలు పడేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీజీపీ మహేందర్‌రెడ్డిని ఆదేశించారు. మరణించిన ఎఫ్ఆర్వో కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియాను సీఎం ప్రకటించారు. దాడిలో మరణించిన శ్రీనివాసరావు డ్యూటీలో ఉంటే ఏ విధంగానైతే నిబందనల ప్రకారం జీతభత్యాలు అందుతాయో అవే నిబంధనల ప్రకారం ఆయన కుటుంబానికి పూర్తి వేతనాన్ని అందించాలని, రిటైర్మెంట్ వయస్సు వరకు వారి కుటుంబ సభ్యులకు ఈ వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. కారుణ్య నియామకం కింద కుటుంబ సభ్యుల్లో అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ఎఫ్ఆర్వో మృతదేహానికి ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సీఎస్ సోమేష్‌కుమార్‌ను ఆదేశించారు. అటవీశాఖా మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌లు ఎఫ్ఆర్వో అంత్యక్రియల్లో పాల్గొని సంబంధిత ఏర్పాట్లు దగ్గరుండి చూసుకోవాలని సీఎం ఆదేశించారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను ఏ మాత్రం సహించబోమని సీఎం స్పష్టం చేశారు. దోషులను కఠినంగా శిక్షిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సర్కార్ అండగా ఉంటుందని, ఎలాంటి జంకు లేకుండా తమ విధిని నిర్వర్తించాలని సీఎం భరోసా ఇచ్చారు.

## పామాయిల్ ఫ్యాక్టరీలో 2.5 మెగావాట్ల పవర్‌ప్లాంట్

(మొదటి పేజీ తరువాయి..)

ఆధునీకరించేందుకు సన్నద్ధమైనట్లు వివరించారు. అంతే కాకుండా..,సీజన్‌లో పెద్దఎత్తున ఫ్యాక్టరీకి ముడిపామాయిల్ గెలలను తీసుకువచ్చే ట్రక్కుల డ్రైవర్లు, లేదా రైతులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా ప్రాంగణంలోనే ప్రత్యేక వసతి కల్పిస్తున్నామన్నారు. ఏకకాలంలో 150 నుంచి 200 ట్రాక్టర్లు ఇతర వాహనాలు పార్క్‌చేయవచ్చన్నారు. ఇప్పటిదాకా ఈ సౌకర్యం లేని కారణంతో, పెద్దఎత్తున ఎఫ్ఎఫ్‌బి ట్రాన్స్ పోర్ట్ వెహికల్స్ జాతీయ రహదారిమీదనే నిలిచిపోవడం మూలంగా ట్రాఫిక్ అంతరాయంతో పాటుగా, రహదారి ప్రమాదాల విషయంలో కూడా భయ పడాల్సి వచ్చిందన్నారు. ఇకపై ఆ అవస్థలుండవని, ఉత్పత్తిదారుల కు అన్ని విధాలుగా సౌకర్యంగా ఉంటుందని రెడ్డి పేర్కొన్నారు. దీంతోపాటుగా యూ నిట్‌లో రెండవ ప్లాట్‌ఫాం, మరో వేయింగ్ బ్రిడ్జిని కూడా అందుబాటులోకి తెస్తున్నామన్నారు. అదేవిధంగా అప్పారావుపేట యూనిట్‌ని గరిష్ఠంగా 90టన్నుల గానుగ సామర్థ్యానికి తీసుకువెళతామని వెల్లడించారు.

### రికార్డు స్థాయిలో కొత్త తోటల విస్తరణ :

ఈఏడాది జూన్ మాసం నుంచి ఇప్పటిదాకా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కేవలం ఐదు మాసాల్లో 10వేల ఎకరాల్లో కొత్తగా పామాయిల్ తోటలను విస్తరించడం జరిగిందని, త్వరలో ఈ సంఖ్య 24 వేలకు చేరబోతున్నదని కృష్ణారెడ్డి గర్వంగా ప్రకటించారు. ఇవి మరో నాలుగేళ్ళలో పూర్తిస్థాయి ఫలసాయాన్ని అందించబోతుండగా, ఇప్పటికే 30వేల ఎకరాల్లోని తోటలనుంచి రైతాంగం ఆదాయాన్ని పొందుతున్నదని చెప్పారు. రాష్ట్రం మొత్తంమీదా ఈ రెండు జిల్లాలే ప్రథమశ్రేణిలో నిలబడ్డాయన్నారు.

### గణనీయంగా పెరిగిన ఆయిల్ రికవరీ :

గడచిన ఆయిలీయర్‌లో అంటే మొన్నటి అక్టోబర్ మాసాంతానికి తీసిన గణాంకాల ఆధారంగా గమనించినప్పుడు అప్పారావుపేట-అశ్వారావుపేట ఫ్యాక్టరీల్లో ఆయిల్‌రికవరీ శాతం గణనీయంగా పెరిగిందని ఛైర్మెన్ ప్రకటించారు. అంతకుముందు 19.22 కాగా ఇప్పుడు అది 19.32శాతానికి చేరుకున్నదన్నారు. 2.62లక్షల టన్నుల ముడి పామాయిల్ గెలలను గానుగ ఆడామని, దీనికి మునుపు ఇది 2.32 లక్షల టన్నులుగా ఉన్నదని డాటా అందించారు. కొత్త తోటలు ఫలసాయాన్ని ఇచ్చే కొద్దీ ఈ ఏన్యువల్ ఎరైవల్స్ పెరుగుతూ ఉంటాయనే విషయాన్ని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదని అన్నారు.

### కవులు రైతుల కోసం ప్రత్యేక ఫ్రూట్‌కోడ్ విధానం :

పామాయిల్ తోటలను కవులుకి తీసుకున్న రైతుల ప్రయోజనం కోసం ప్రత్యేక ఫ్రూట్‌కోడ్ విధానాన్ని తీసుకువస్తున్నామని, మరో వారంలో వచ్చే డిశెంబర్ నుంచీ ఇందుకోసం స్పెషల్‌డ్రైవ్ చేపడతామని వివరించారు. నిజమైన కవులు రైతుల్ని గుర్తించి, వారికి కేవలం ఏడాది కాలపరిమితికి మాత్రమే ముందుగా ఫ్రూట్‌కోడ్ జారీచేయడం జరుగుతుందని, ఆతరువాత అసలు రైతుల స్టేట్‌మెంట్ల ప్రాతిపదికన రెన్యువల్ చేస్తామన్నారు. పట్టాదారులు ఒకవేళ వారికున్న మొత్తం భూమిని కవులుకి ఇచ్చేసే పక్షంలో, ఇంక అసలు యజమానికి కోడ్ ఉండదన్నారు. ఏదేని ప్రత్యేక సందర్భాల్లో అసలైన భూయజమానులు తమకున్న తోటలో కొంత భాగాన్ని లీజుకిచ్చి మరికొంత ఉంచుకున్నప్పుడు మాత్రమే, లీజ్‌హోల్డర్‌కి-యజమానికీ ఇద్దరికీ కోడ్ సౌకర్యం ఉంటుందని చెప్పారు. ఏరైతయినా తమ భూమిని విక్రయిస్తే వెంటనే సమాచారం తెలియజేయాలని, వారి ఫ్రూట్‌కోడ్‌ని రద్దుపరచుకోవాలన్నారు. అలానే వేర్వేరు మండలాల్లో ఒకే రైతుకు వేర్వేరు తోటలుంటే, ఒకే కోడ్ ఇచ్చే విధానం కూడా ఇకపై ఉండదని, రెండుచోట్లా విడివిడిగా కార్డు జారీచేస్తామన్నారు. ఉన్నతస్థాయిలో ఈ ప్రక్షాళణపై విధివిధానాలు తయారవుతున్నట్లు రెడ్డి వివరించారు.

### విజయ బ్రాండ్‌తో బియ్యం అమ్మకాలు :

విజయ బ్రాండ్ తో ఫైన్‌రైస్ విక్రయాలు కూడా ప్రారంభించామన్నారు. నాణ్యమైన సోనా మసూరి ఇస్తున్నామని, క్వాలిటీలో రాజీపడేదే లేదన్నారు. బయటి మార్కెట్‌లో ఈ విషయంలో మంచి సరుకు దొరక్క వినియోగదారులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ, దీన్ని అధిగమించేందుకు ఇలా వినూత్న విధానాన్ని తీసుకున్నామన్నారు. ఖమ్మం జిలాల్లోని కల్లూరుగూడెం లో 2026 నాటి కల్లా మరో అధునాతన ప్రాసెసింగ్ యూనిట్ రాబోతున్నదని, 30టన్నుల గానుగ సామర్ధ్యంతో నెలకొల్పబోయే ఈ ఫ్యాక్టరీకి దాదాపు రూ.200కోట్ల అంచనాలున్నాయనే అంశాన్ని పునరుద్ఘటించారు. అశ్వారావుపేట నర్సరీలో రూ.65లక్షల వ్యయంతో అంతర్గత రహదారుల (బిటిరోడ్) నిర్మాణం పూర్తవుతున్నదని, ఇంత అభివృద్ధి సాధనలో ఫెడరేషన్ ఎండి, జిఎం, తదితర అధికార యంత్రాంగంతో పాటుగా, అశ్వారావుపేట డివిజినల్ మేనేజర్ ఆకుల బాలకృష్ణ, అప్పారావుపేట ఫ్యాక్టరీ మేనేజర్ కల్యాణ్‌ల కృషిని ఛైర్మెన్ ప్రత్యేంకంగా అభినందించారు.

## ఏసీబీ వలకు చిక్కిన అవినీతి చేపకు రిమాండ్

**తిరుమలాయపాలెం,నవంబర్ 22, ప్రభాతవార్త ః**

మండల పరిధిలోని పలు గ్రామాల్లో జరిగని పనులలో జరిగిన పలు గ్రామాల్లో జరిగిన పనులకు మండల పరిధిలోని తాళ్ళచెరువు గ్రామంకు చెందిన కాంట్రాక్టర్ గడిపోడి రాజా ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు దాడులు చేసి అవినీతి ఆరోపణలపై విచారణ చేసి సేకరించిన పత్రాలను స్వాధీన పరుచుకొని పూరినత ఆధారాలతో ఆయనను ఏసీబీ కోర్టులో హాజరు పరిచి రిమాండ్ చేసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ప్రభుత్వ అధికారి ప్రభుత్వ రూ. లక్షల వేతనాలు ఇచ్చి నియమిస్తే వాళ్ళు అవినీతి కాంట్రాక్టులు చేసే పని ప్రభుత్వ పనికి అడ్డం పడుతుంది. కాంట్రాక్టర్లు అధికారులకి ముట్టజెప్పి తైలాలకు పనుల్లో నాణ్యత కొరబడుతుంది. ప్రభుత్వ రూ. లక్షలు ఇచ్చిన కాంట్రాక్టులకు చేసి పనిలో క్షేత్రస్దాయిలో అధికారులు పనులు చేయడంలో అవినీతి పాల్పడుతుంటే గుత్తేదారులు నాణ్యత లోపంతో చేస్తున్నారు. మండల పరిధిలోని అర్‌డబ్లుఎస్ మిషన్ భగీరథ పంచాయితీరాజ్ మిషన్ భగీరథ ఎన్‌ఆర్‌ఈజీఎస్ జరిగిన అవినీతిలో ఎంతో మంది ప్రధాన అధికారుల పాత్ర ఉందని ఏసీబీ అదికారులు దిక్కరించారు. మండలంలోని జరిగిన మిషన్ భగీరథ పనుల్లో రూ. వెల కోట్లు అవినీతి జరిగినట్లు ఏసీబీ అదికారులకు సమాచారం ఉంది. ఏ సమయంలోనైనా వారి మీద ఏసీబీ అధికారులు దాడి చేస్తారని సమాచారం ప్రభుత్వం ఇసునతన్న రూ. లక్షల వేతనం చాలక అవినీతికి పాల్పడుతున్న అధికారులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా కలెక్టర్ ఏపీ గౌతమ్, ఏసీబీ అదికారులకు పూర్తి బాధ్యతలు ఇచ్చినట్లు సమాచారం.

## విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎంపీడిఓ సస్పెన్షన్

(మొదటి పేజీ తరువాయి..)

అను దీప్ సస్పెండ్ చేశారు. చర్ల ఎంపీడిఓ బాధ్యతలు స్వీకరించి నాటి నుండి ఆయనపై పలు ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వం ఇటీవల చేపట్టిన పోడు సర్వేలోను నిర్లక్ష్యంగా వ్యవహరిం చినందుకు బాధ్యుడుగా చేస్తూ సస్పెండ్ చేసినట్లుగా సమాచారం. ఆయన స్థానంలో చర్ల ఎంపీడిఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న బద్ది రామక్రిష్ణకు ఇంచార్జి ఎంపీడిఓగా బాధ్యతలు అప్పగించారు.

# ప్రారంభమైన ఉర్సు ఉత్సవాలు





ఇల్లెందు, ప్రభాతవార్త :
ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురం సమీపంలోని హజరత్ నాగుల్‌మీరా మౌలాచాన్ దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలు మంగళవారం సాయంత్రం ప్రారంభం అయ్యాయి. ముందు రోజు సాయంత్రం హజరత్ ఖాసీం దుల్హాదర్గాహ్ షరీఫ్ నుంచి గంథం (చందనం) తీసుకెళ్లే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇల్లెందు పట్టణంలోని నెం.2 బస్తీలో వెలిసిన దర్గా వద్ద నుంచి ఊరేగింపుగా నాగుల్‌మీరా దర్గా వరకు తీసుకెళ్తారు. అర్ధరాత్రి వరకు ఊరేగింపు కొనసాగనుంది. అనంతరం బుధవారం ఉదయం 8 గంటల నుంచి ఇక్కడి నుంచే భారీ ఊరేగింపు (జులూస్) మొదలై సాయంత్రం వరకు నాగుల్‌మీరా దర్గాకు చేరనుంది.

## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

సత్తుపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త:



హిందూ సాంప్రదాయాల ప్రకారం తండ్రి మరణం అనంతరం అంత్య క్రియలకువారసుడై కొడుకుతో తలకొరివి పెట్టే సాంప్రదాయం కొనసాగుతూ వస్తుంది. సత్తుపల్లి పట్టణానికి చెందిన ఒ రిటైర్డు అటవీశాఖలో రిటైర్డు ఉద్యోగి పూల భూపతి (83)కు ముగ్గురు సంతానం కూడా కూతుర్లే కావడంతో తల కొరివి తాము సైతం అంటూ ముందుకు వెళ్లి మంగళవానం అంత్య క్రియల తతంగమంతా కూతుర్లే నిర్వహించడంతో ఈ సంఘటన పలువురిని కంట తడి పెట్టించింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి ....... అటవీశాఖలో పూలభూపతి దమ్మపేట, అశ్వారావుపేట, సత్తుపల్లి, ఫారెస్టు రేంజ్ కార్యాలయాలలో 30 సంవత్సరాలుపైగా మకుటం లేని అధికారిగా విధులు నిర్వహించి ఎంతో మంది అ ధికారులు మరియు పలు వర్గాల ప్రజల నుంచి అభిమానాన్ని చూరగొన్నారు. పట్టణంలోని తుమ్మూరు రామారావు వీధిలో నివసిస్తున్న పూల భూపతికి ఆకస్మికంగా గుండె పోటు రావడంతో మృతి చెందారు. ఆయన ముగ్గురు భబిత, బినిత, వినితలు తండ్రి అంత్య క్రియలో వారే స్వయంగా పాల్గొని తల కొరివి పెట్టి కొడుకులు లేనిలోటునుకూతర్లు తీర్చారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సత్తుపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త:
రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు అన్నారు. సత్తుపల్లి మండలం సధాశివుని పాలెం, కిష్టారం, రామానగరం గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండిస్తున్నటువంటి పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో భాగంగా రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తూ కేంద్రాలను ఆయా గ్రామాల లో ప్రారంభించడం జరుగుతుందని ఆమె అన్నారు. రైతులు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంటలు మధ్య దళారుల భారిన పడకుండా ప్రభుత్వం మద్దతు ధర క్వింటాకు రూ. 2060 కల్పిండచం జరిగిదని, గ్రేడ్ 2 క్వింటాకు రూ. 2040 చొప్పున ప్రకటించిందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల నుంచి కొన్న ధాన్యానికి ప్రభుత్వం 10 రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాలలో ప్రభుత్వం జమ చేయడం జరుగుతుందని ఎంపీపీ హైమావతి శంకర్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, వి. కళావతి, చెట్టుమాల రేణుకా ఈశ్వర్, ఎంపిటీసీ పాలకుర్తి సునిత రాజు, ఏపీఎం మనోజ్, మండల మహిళా సమైఖ్య ఓబీ సభ్యులు అశ్విని, పుష్పలత, పద్మ, సంధ్యారాణి, ఏఈవో వసంత, రాజేశ్వరి, రాణి, విజయలక్ష్మీ, సత్యవతి, కృష్ణవేణి, కోటమ్మ, రైతులు దామోదర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రాఘవరెడ్డి, లక్ష్మారెడ్డి, మాచినేని నాగేశ్వరరావు, నరుకుళ్ల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

### కామేపల్లి సాయిబాబా ఆలయంలో నిత్యాన్నదానం

**కామేపల్లి,:** కామేపల్లి సాయిబాబా ఆలయంలో మొండ్రు పుల్లయ్య గురుస్వామి ఆధ్వర్యంలో నిత్యాన్నదాన కార్యక్రమంలో 20వ,రోజు తాత నరేష్‌స్వామి వారి కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామి పడిపూజను సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. నరేష్ స్వామి పుట్టినరోజు కేక్ కట్ చేసి స్వాములకు అన్నదానం నిర్వహించారు.

## రాజసాయి మందిర వార్షికోత్సవంలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే



పెనుబల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త
మండల పరిధిలోని వియం. బంజర్‌లోగల శ్రీ విజయసాయి రాజ మందిర 23వ వార్షిక మహోత్సవానికి మంగళవారం వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాజసాయి మందిర కమిటీ ఆహ్వానం మేరకు వార్షికోత్సవ మహోత్సవానికి హాజరైన వైరా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో, పూర్ణకుంభంతో ఎదురేగి స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. వైరా ఎమ్మెల్యేతో పాటు వెంకట నారాయణ, వైరా మార్కెట్ కమిటి చైర్మన్ బిడికె రత్నం వార్షికోత్సవానికి హాజరయ్యారు.

## లక్ష్యలో ఈవ్‌టీజింగ్‌పై అవగాహన సదస్సు



పెనుబల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త
మండల కేంద్రంలోని లక్ష్య టాలెంట్ స్కూల్‌లో విద్యార్థినీ విద్యార్థులకు వియం. బంజర్ ఎస్సై సూరజ్ మంగళవారం ఈవ్‌టీజింగ్, ట్రాఫిక్ రూల్స్, చిన్నారులకు లైంగిక వేధింపులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ మైనర్లు వాహనాలు నడపటం నేరమని, లైసెన్సు లేకుండా వాహనాలు నడపరాదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్య స్కూల్ ప్రిన్సిపాల్ పాలగాని ఈశ్వర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నాలుగు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సత్తుపల్లి, ప్రభాతవార్త:



వేంసూరు మండలంలో పలు గ్రామాలలో మంగళ వారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ పగుట్ల వెంక టేశ్వరరావు ప్రారం భించారు. కుంచపర్తి, చిన్నమల్లేల, రామన్నపాలెం, అడిసర్లపాడు గ్రామాలలో మహిళా సమాఖ్య (ఐకేపీ) ఆధ్వర్యంలో ఈ కేంద్రాలను ప్రారంభించారు. కేంద్ర ప్రభ్వుం ధాన్యాన్ని కొనుగోలు చేయనప్పటికీ ంరైతులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి మద్దతు ధర ప్రకటించి ధాన్యాన్ని ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేస్తుందని ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొడ్డా శ్రీ లక్ష్మీ కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు వేల్పుల ప్రేమలత, నాగుల మీర, సుధాకర్, వెంకటేశ్వరరావు, ఏపీఎం శ్రీనివాసరావు, ఏఈవోలు అనూష, కావ్య, సీసీ చెన్నారావు, గ్రామ దీపిక తులసీ, అడిసర్లపాడు ఉప సర్పంచ్ చంద్ర శేఖర్‌రెడ్డి, కె. శ్రీనివాసరావు, పుల్లారెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అయ్యప్ప భక్త మండలి నిత్యాన్నదానం



కామేపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:
కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 41రోజుల నిత్యాన్నదానంలో భాగంగా 19వ,రోజు అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో మంగళవారం పడిపూజ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పడిపూజా కార్యక్రమంలో తంగేళ్ళపల్లి తిరుపతయ్యస్వామి, కన్నమాల రాంబాబు స్వామి, భాగం రామారావుస్వామి, కామ వెంకటేశ్వర్లు స్వామి, కన్నమాల వెంకటేశ్వర్లు స్వామి, గుగ్గిళ్ళ రవిస్వామి, దుంపటి ఉపేందర్‌స్వామి, హీరాలాల్ స్వామి, బంజారా వెంకన్న స్వామి, కాశిబోయిన నవీన్‌స్వామి, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 24న ముచ్చర్ల, జాస్తిపల్లి పాఠశాలలో స్పెషల్ డ్రైవ్

కామేపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం ముచ్చర్ల, జాస్తిపల్లి ప్రభుత్వం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్టీసీ ఖమ్మం డిపో మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ రామయ్య ఆదేశాల మేరకు దివ్యాంగులకు 50 శాతం రాయితీపై బస్‌పాసులు ఈ నెల 24న జారీ చేస్తారని మంగళవారం తెలిపారు. బస్ పాసు కోసం వచ్చే దివ్యాంగులు సదరన్ సర్టిపికెట్ జిరాక్స్ కాపీ, ఆధార్‌కార్డు జిరాక్స్, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, రూ.50లు తీసుకొని రావాలని కోరారు. ముచ్చర్ల, జాస్తిపల్లి గ్రామంలోని దివ్యాంగులు అందరూ వినియోగించుకోవాలన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రేస్ నాయకులు



వైరా,నవంబర్22,ప్రభాతవార్త:
వైరా మండల పరిధిలోని గరికపాడు గ్రామ నివాసి గౌరవరపు మోష ఇళ్ళు ప్రమాదవశాత్తు మంటలు చేలరేగాయి. ఈ ప్రమాదంలో ఇళ్ళు పూర్తిగా దగ్ధమైంది. దీంతో ఆ కుటుంబం కట్టుబట్టలతో మిగిలింది. విషయం తెలుసుకున్న కాంగ్రేస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టిపిసిసి సభ్యులు, వైరా నియోజకవర్గ ఇంచార్జి మాలోతు రాందాస్‌నాయక్, మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, సీనియర్ కాంగ్రేస్ నాయకులు రాంపూడి రోశయ్య, సీనియర్ కాంగ్రేస్ నాయకులు యడ్లపల్లి వీరయ్యచౌదరి, వైరా నియోజకవర్త యూత్ కాంగ్రేస్ పమ్మి అశోక్, పువ్వాళ్ళ రాము, పాలేటి నర్సింహారావు, ఆది ఆనందరావవు, డి.కిషోర్, తోటకూర నాగేశ్వరరావు, సిహెచ్.మాధవరావు, వేలునపల రత్నభరత్, హనుమంతరావు, కోటేశ్వరరావు, ఎం.సతీష్ సంఘటనా స్థలాన్ని పరిశలించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆదుకుంటామని హామి ఇచ్చి ఆర్థిక సాయం అందజేశారు.

## యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా శ్రీకాంత్

తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 22



టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా కె శ్రీకాంత్ ఎన్నికయ్యారు. రెండురోజుల పాటు వైరాలో జరిగిన యుటిఎఫ్ జిల్లా మహాసభల్లో మండల పరిదిలోని లక్ష్మీపురం పాఠశాలలో పనిచేసే కె శ్రీకాంత్ తిరిగి జిల్లా కార్యదర్శిగా ఎంపికయ్యారు. శ్రీకాంత్ తండ్రి వీరభద్రాచారి గతంలో యుటిఎఫ్‌లో ప్రదానభూమిక పోషించగా ఆయన తనయుడు తల్లాడ మండల అధ్యక్ష కార్యదర్శిగా బాద్యతలు నడిపించ టమేగాక జిల్లా కార్యదర్శిగా ఎంపికకావడం పట్ల మండల యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు బి పర్మానాయక్, బి సుధాకర్‌లు అభినందనలు తెలిపారు.




# పంచాయతీలలో నిరంతరం పర్యవేక్షణ జరపాలి

**-డీపీఓ రమాకాంత్**

పినపాక ప్రభాతవార్త: గ్రామ పంచాయతీలలో కార్యదర్శిలు, స్థానిక సర్పంచులు నిరంతరం పర్యవేక్షణ జరపాలని జిల్లా పంచాయతీ శాఖ అధికారి రమాకాంత్ అన్నారు. మండల పరిధిలోని భూపాలపట్నం, జానంపేట, దుగినేపల్లి గ్రామ పంచాయతీలను ఆయన మంగళవారం సందర్శించి పారిశుధ్య, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు, సెగ్రిగేషన్ పనుల తీరును పరిశీలించారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ.. పంచాయతీలోని గ్రామాలలో విధిగా 100% ఇంటి పన్నులు వసూలు చేయాలని సూచించారు. తడిచెత్త, పొడి చెత్త వేరు చేసే పద్ధతిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తప్పనిసరిగా పంచాయతీలలో కంపోస్ట్ ఎరువును తయారు చేయాలని మొక్కల పెంపకంపై అశ్రద్ధ వహించారాదని, వీదిలెట్ల సమస్యలు తలెత్తకుండా ఉండాలని, పారిశుద్యం విషయంలో రాజీపడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మండల ఇంచార్జ్ రమణ, మండల ఎంపీఓ బత్తిని శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన కోల్ లోడింగ్ అన్‌లోడింగ్ వర్కర్లు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్22:



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మణుగూరు ఏరియా లారీ కోల్ లోడింగ్, అన్ లోడింగ్ వర్కర్లు కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆయన సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కారం అయ్యేలా చూస్తానని తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ నాయకులు కత్తి రాము, బొగ్గు ముఠా నాయకులు రాజబాబు, చందర్, వీరారెడ్డి పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు పరిశీలించిన ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్22:



మణుగూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ నిర్మాణ పనులను మంగళవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా నూతన హంగు, ఆర్భాటాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం జరుగుతుందన్నారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా నాణ్యతతో పనులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను సంబంధిత అధికారులు వేగంగా నాణ్యతతో జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ నాయకులు వట్టం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోటా శ్రీనివాసరావుకు ఘన సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్22:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేస్తూ పదోన్నతిపై కొత్తగూడెంకు బదిలీపై వెళ్తున్న కోటా శ్రీనివాస రావును ఏరియా వర్కుషాపు, 132 కేవీ సబ్ స్టేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఏరియా వర్కు షాపు కార్యాలయం నందు పూలగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(వర్కుషాపు) నర్సి రెడ్డి, ఎస్ఈ మధుసూదన్, నాగేశ్వరరావు, యాకూబ్‌మీయా, సీతారాం రెడ్డి, సుధాకర్, సదానందం పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత వైద్యశిబిరం

కరకగూడెం,ప్రభాతవార్త:

మండల పరిధిలోని అనంతారం గ్రామం రైతువేదికలో ఐటిడిఏ భద్రాచలం వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిధిగ కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక హజరై వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్యశిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన వచ్చిందని ఆమె అన్నారు. అనంతరం వైద్యులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారి డా. పర్షియానాయక్ మాట్లాడుతూ మొత్తం 500 మందిని పరీక్షించారు. ఇందులో 51 గర్భిణీ స్త్రీలకు అల్ట్రా సౌండ్ స్కానింగ్ నిర్వహించినట్లు తెలిపారు. మరో 160 మందికి పరీక్షలు నిర్వహించి అందులో 21 మందిని కంటి ఆపరేషన్‌కు రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు. హరిప్రియ, హారిక, ఎన్ శ్రీలత, సంజీవరావు, ఎంపీడీఓ శ్రీను. హెచ్ఈఓ దుర్గారావు, ఏఎమ్ గొంది వెంకటేశ్వర్లు, స్థానిక వైద్యసిబ్బంది పాల్గొన్నారు..



## ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి

భూపాలపల్లి రూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త

90 సంవత్సరాల సుధీర్ఘ చరిత్ర కలిగిన ఆర్టీసీ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని భూపాలపల్లి ఆర్టీసి అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న



అన్నారు. ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని నాగారం గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయాణికులను రవాణ చేయటంలో భాగంగా సంస్థకు నష్టం కలుగుతున్నప్పటికిప్రజల సురక్షిత ప్రయాణం కోసం, సంక్షేమం కోసం సదూపాయాలను మెరుగు పరచటం జరుగుతుందని అన్నారు. ఆర్టీసి సంస్థ అందించే సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిపో సిఆర్‌సి చంద్రమౌళి, డ్రైవర్ రాజేందర్, నాగారం గ్రామ ఉపసర్పంచ్ మల్లేష్, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి పాష, యూసుప్ పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు గ్రహితకు సన్మానం

భూపాలపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త



బెస్ట్ సింగర్ నేషనల్ అవార్డు గ్రహిత బందెల చందర్‌రావును మంగళవారం గనుల వృత్తి శిక్షణ కేంద్రంలో ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈనెల 13న బహుజన సాహిత్య అకాడమి ఆద్వర్యంలో ప్రతి ఏటా దేశంలోని కవులు, రచయితలు, ఉద్యమకారులు, సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఇతర రంగాల్లో రాణిస్తున్న వారిని గుర్తించి అవార్డులను ప్రధానం చేయటం జరుగుతున్నది. ఇందులో భాగంగా భూపాలపల్లి ఏరియా సింగరేణి కాలరీస్ కంపనీ లిమిటెడ్‌లో హెడ్ ఓవర్‌మెన్‌గా పనిచేస్తున్న బందెల చందర్‌రావుకు ఉత్తమ జాతీయ సింగర్‌గా అవార్డుకు ఎంపికయ్యారు. కాగా ఈనెల 13న డిల్లీలో జరిగిన కార్యక్రమంలో చందర్‌రావు జాతీయ బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి గనుల వృత్తి శిక్షణ కేంద్రంలో ఉద్యోగులు సన్మానం చేశారు. జాతీయ అవార్డు గ్రహిత చందర్‌రావును గనుల వృత్తి శిక్షణ కేంద్రం మేనేజర్ రామన్ వి పాఠక్, డీజీఎం మహేష్, హెడ్ ఓవర్ మెన్ ఆంజనేయులు, రమేష్, మెకానికల్ ఇంచార్జీ దేవేందర్, సూపరెం డెంట్ సదానందం, సోనియా, రాజేశ్వరి, గోపాల్ శాలువా కప్పి అభినందించారు.

## సిఎంఆర్‌ఎఫ్, కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**-వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నాయకులు**

**-లబ్దిదారుల ఇంటికి వెళ్లి చెక్కుల పంపిణీ**

**-ఎమ్మెల్యే గండ్ర నిర్ణయం పట్ల హర్షం**

చిట్యాల, నవంబర్ 22, ప్రభాతవార్త

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలన్ని ప్రజల ఇంటి వద్దకు చేరేన, వినూతన్న కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈనేపథ్యంలో మంగళవారం మండలకేంద్రంలో బాధితులకు, లబ్దిదారులకు మంజూరైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను మండల శాఖ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ గొర్రె సాగర్, ఎంపిపి దావు వినోద నేతృత్వంలో పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మన్ క్రాంతికుమార్ రెడ్డి, వైస్ ఛైర్మన్ గణపతి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తూరి రాజిరెడ్డి, సర్పంచ్‌లు ఆకుల రవీందర్, పుట్టపాక మహేందర్, పువ్వాటి రాణి-వెంకటేశ్వర్లు, కర్రె మం.ఉల అశోక్ రెడ్డి, ఎంపిటీసీలు తిరుపతి, పద్మ-నరేందర్, కో-ఆప్షన్ సభ్యుడు రాజ్ మహ్మద్, నాయకులు వీరస్వామి, రవీందర్, రమణాచారి, రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# టీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి

## జడ్పీ చైర్మన్ లింగాల

*మధిర, నవంబర్ 22, (ప్రభాతవార్త :* టీఆర్ఎస్ ప్రభుత్వం బంగారు తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా గ్రామాల, పట్టణాల అభివృద్ధి కొనసాగిస్తోందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు మంగళవారం పేర్కొన్నారు. మధిర మండలం ఇల్లూరు, వంగవీడు గ్రామాల్లో పర్యటించిన ఆయన ఆయా గ్రామాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ప్రజా ప్రతినిధుల తో కలసి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా ఇల్లూరు గ్రామంలో క్రీడా ప్రాంగణం ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో వైకుంఠదామం ప్రారంభించారు. అదే గ్రామంలో ఇల్లూరు టూ ఖమ్మంపాడు మధ్య నిర్మించిన బ్రిడ్జ్ వదనద అప్రోచ్ రోడ్డు పనులను రైతులతో కలసి పరిశీలించారు. అనంతరం వంగవీడు గ్రామానికి చేరుకొని గ్రామంలో జడ్పీ నిధులు రూ. 5లక్షలతో నిర్మించనునన డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్ 8ఏండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. గ్రామాల్లో



అవసరమైన మౌలిక సదుపాయాలు డంపింగ్ యార్డు, వైకుంఠదామాలు, గ్రామ పంచాయితీలకు ట్రాక్టర్లు ఏర్పాటు, అంతర్గత రోడ్లను సీసీ రోడ్లగా మార్చడం, రైతుబంధు, రైతుభీమా, పేద, మధ్య తరగతి కుటుంబాల్లో ఆడబిడ్డ పెళ్ళికి కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ లాంటి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 24గంటల విద్యుత్ సరఫరా, రైతన్నలకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సాధించుకున్న రాష్ట్రంలో అభివృదినద సంక్షేమ ఫలాలు నేరుగా ప్రజలకు అందుతాఉన్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండెం లలిత, మండల పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు చిత్తారు నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, సర్పంచ్ కోట రామారావు, బొగ్గుల పద్మావతి, ఎంపీటీసీ రామకోటమ్మ, రైతు బంధు సమితి మండల కన్వీనర్ చావా వేణు, మండల పార్టీ కార్యదర్శి బొగ్గుల భాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ప్రియాంక, కర్నాటి దుర్గా, శ్రీనివాసరావు, కూన నరేందర్‌రెడ్డి, తాళ్ళూరి హరీష్‌బాబు, అబ్బూరి రామన్, ముత్తవరపు ప్యారీ, జవ్వాజి రవి, జల్లేపల్లిట బాబురావు, ఇల్లూరు వంగవీడు, గ్రామశాఖ అధ్యక్షులు ప్రసాద్, బండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నవకాంత్‌ను బతికించుటకు దాతలు ముందుకు రావాలి: బొమ్మెర

*ఎర్రుపాలెం, నవంబర్ 22, (ప్రభాతవార్త :* మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన కూరపాటి నవకాంత్ గత కొన్ని రోజులుగా కిడ్నీ సమస్యలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని తెలుసుకొని మంగళవారం హైదరాబాద్ గాంధీ హాస్పిటల్‌కి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని కిడ్నీ సమస్య చికిత్స రూ. 12లక్షలు ఖర్చు



అవుతుంది. దాతలు సహృదయంలో సహకరించాలని నవకాంతిని కాపాడండి... ఎవరైనా దాతలు 9505938870 ముందుకొచ్చి ఆ యువకుడు ప్రాణాలు కాపాడాలని హృదయపూర్వకంగా వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కూరపాటి సునీల్ మాదిగ, మధిర నియోజకవర్గ జాగృతి ఇన్‌చార్జీ బొబ్బిళ్ళపాటి బాబురావు, కూరపాటి రమేష్, వరుణ్, రితీష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సైనిక్ స్కూల్లో ప్రిన్సిపాల్‌ను నియమించాలి

*నర్సంపేట, నవంబర్ 22, (ప్రభాతవార్త* గిరిజన సైనిక్ స్కూల్లో ప్రిన్సిపాల్‌ను నియమించాలని ఎబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిప్యూటీ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందించారు. అనంతరం బొట్ల నరేష్ మాట్లాడుతూ గిరిజన ఆదివాసి విద్యార్థులకు ఆర్మీ మరియు నేవీ ఎన్‌డీఏ ఎయిర్ ఫోర్స్ శిక్షణ రంగాల్లో రాణించాలని గొప్ప సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేశారు. దానికి ప్రత్యేక అభినందనలు అశోక్ నగర్ సైనిక్ స్కూల్లో సుమారు 640 మంది ఉండి




విద్య అభ్యసిస్తున్నారు. వారికి సంఖ్యకు అనుగుణంగా నూతన భవనం నిర్మాణం మరుగు దొడ్లు మంచినీటి సౌకర్యం పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని స్కూల్ ప్రాంగణంలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని మరియు ముఖ్యంగా 640 మంది విద్యార్థులకు పర్యవేక్షణ చేయడానికి రెగ్యులర్ ప్రిన్సిపాల్ లేకపోవడం వలన పర్యవేక్షణ లోపిస్తుంది. కాబట్టి తమర తక్షణమే స్పందించి రెగ్యులర్ ప్రిన్సిపాల్ నియమించుటతో పాటు మరియు గిరిజన సైనికులనెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ గిరిజన సంక్షేమ రీజినల్ కో ఆర్డినేటర్ డి ఎస్ వెంకన్న మరియు రాజేందర్, సందీప్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ

# సభను విజయవంతం చేయండి

*నర్సంపేట, నవంబర్ 22, (ప్రభాతవార్త* ఈనెల 26న నర్సంపేట పట్టణం ప్రజ్ఞ జూనియర్ కాలేజిలో నిర్వహి చే భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ జన్ను సాంబయ్య ఆర్ పి ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రకటన విడుదల చేశారు. ఆ దేశంలో అంటరాని తనం, కుల వివక్షత బ్రాహ్మణీయ మనువాదుల కోరల్లో చిక్కుకున్న ఈ దేశ ప్రజలకు భారత రాజా ్యంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ దక్కా చిగా నిలబడి మహోత్తరమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తూ మనువాదుల అరాచకాలకు అక్రమాలకు అడ్డుకట్ట వేయాలనే సంకల్పంతో బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన చైర్మన్‌గా ఎన్నికై ప్రపంచ దేశాల రాజ్యాంగాలను వడబోసి మన దేశంలోనే సమసమాజ నిర్మించడమే లక్ష్యంగా భారత రాజ్యాంగాన్ని రచించిన ఆ రాజ్యాం గాన్ని 1949 నవంబర్ 26న భారత పార్లమెంట్‌లో అంబేద్కర్ సమర్పించడం వెంటనే ఆమోదించడం జరిగింది. రాజ ్యంగంలోనే మౌలిక మైన హక్కులను చట్టాలను ప్రజలకు అందకుండా గత 72 సంవత్సరాలుగా పాలకులు మను వాదులు ఆ దేశాన్ని పరిపాలిస్తున్న తీరు నేటికి కొనసాగుతుంది. కావున ఈనెల 26 నుండి జనవరి 26 వరకు రాష్ట్రవ్యా ప్తంగా నిర్వహించే కార్యక్ర మంలో భాగంగా ఈ నెల నర్సం పేటలో జరిగే సభకు కుల వ్రజా న ంఘ ాల నాయ కులు ప్రజా ఉద్యమ కారులు అందరు హాజరై జయప్ర దం చే యాలని పిలుపునిచ్చారు.







## బోనకల్ ఎంఈవోగా వై ప్రభాకర్

*బోనకల్, నవంబర్ 24, (ప్రభాతవార్త :* బోనకల్ మండల విద్యాశాఖ అధికారిగా మధిర ఎంఈవో వై ప్రభాకర్‌కు అదనపు బాధ్యతలను మంగళవారం అప్పగించారు. ఇప్పటివరకు ఇక్కడ బాధ్యతలు నిర్వహించిన ఎం ఇందిరాజ్యోతి వ్యక్తిగత కారణాలతో బాధ్యతల నుండి విరమించుకోవడంతో మధిర ఎంఈవోకు ఈ బాధ్యతలను అప్పగిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య ఉత్తర్వులు జారీ చేశారు. కాగా మధిర ఎంఈవోగా గడిచిన 8ఏళ్ళుగా విధులు నిర్వహిసునతన్న వై ప్రభాకర్ ఇప్పటికే ఎర్రుపాలెం మండల ఎంఈవోగా అదనపు బాధ్యతలను కొనసాగిస్తున్న సంగతి విధితమే.



## పాఠశాలల్లో మధ్యాహ్న

### భోజన ఏర్పాట్లను పరిశీలించిన సెంట్రల్ టీం



*మధిర, నవంబర్ 22, (ప్రభాతవార్త :* మధిర మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన ఏర్పాట్లు మంగళవారం సెంట్రల్ కమిటీ సభ్యులు సెంట్రల్ టీం సభ్యులు ప్రసాద్, మాధవరావు సోమవారం పరిశీలించారు. మండలంలోని వివిధ పాఠశాలలను ఈ టీం పరిశీలించారు. మధ్యాహ్న భోజన అమలవుతున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన రికార్డ్స్‌ను అదికారులు పరిశీలించారు. ఇదిలా ఉండగా జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య కూడా మండలంలోని వంగవీడు ప్రాథమికొన్నత పాఠశాలను సందర్శించి ఎఫ్ఎల్ఎన్ అమలు తీరును, మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించారు. వీరి వెంట ఎంఈవో వై ప్రభాకర్ ఉన్నారు.

## పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్



*మధిర, నవంబర్ 22, (ప్రభాతవార్త :* మున్సిపాలిటీలోని వార్డుల్లో పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్ 2వ రోజు మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, కమిషనర్ రమాదేవి నిర్వహించారు. 16వ వార్డులో పర్యటించి పారిశుద్ధ్యంపై తడి, పొడి చెత్తపై వీది దీపాలు, మంచినీటి సరఫరా పై ఇలా పలు విభాగాలు పని తీరులపై వార్డులోని ప్రతి ఇంటికి వెళ్ళి అడగటం జరిగింది. అలాగే తడి, పొడి చెత్త వేరు చేయటపై అవగాహన కల్పించడం, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త బయట వేయకుండా మున్సిపాలిటీ చెత్తబండ్లు వచ్చినప్పుడు చెత్త వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని సులోచన, మున్సిపల్ మేనేజర్ రవీందర్, వారునద ఇన్‌చార్జీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేను ఆశీర్వదించిన ఆధ్యాత్మిక గురువు పరిపూర్ణానందస్వామి

*పాల్వంచ, నవంబర్ 22 - ప్రభాతవార్త:*
కార్తీకమాసం సందర్భంగా పాత పాల్వంచ చింతలచెరువు కట్ట వద్ద ఉన్న శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రాత్రి లక్ష దీపోత్సవం కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. శ్రీపీఠం వ్యవస్థాపకులు, ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ పరిపూర్ణానందస్వామి పాల్గొని ప్రవచనాలు చేశారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని ఆయన వద్ద ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సద్గురు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వీరభద్రం, ఆర్‌కే9 న్యూస్ కేవీ రంగాకిరణ్, మున్సిపల్ కమిషనర్



చింతా శ్రీకాంత్, మంతపురి రాజుగౌడ్, నాగా సీతారాములు, బ్రహ్మకుమారీస్ మహిపతి రామలింగం, కిలారు నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన కేటీపీఎస్, బీటీపీఎస్ ఇంజనీర్లు

*పాల్వంచ, నవంబర్ 22 - ప్రభాతవార్త:*



జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లా న్యాయస్థానాల జడ్జి పసుపులేటి చంద్రశేఖరప్రసాద్‌ను కేటీపీఎస్ 5,6,7 దశలు, సీఈ టీడీ, బీటీపీఎస్ మణుగూరు సీఈ, టీఎస్ జెన్కో ఎస్ఎల్‌ఏ పి.కిషన్‌రావులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించారు. జెన్కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు, టీఎస్ జెన్కో డైరెక్టర్ల సూచనల మేరకు జిల్లా జడ్జిని వారు కలిసి సన్మానించారు. ఈకార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్లు బిచ్చన్న, వెంకటేశ్వర్లు, ఉపేందర్, రవీందర్‌కుమార్, కిషన్‌రావు, డీఈ అన్వర్‌పాషా, రమేష్, నాగయ్యలు పాల్గొన్నారు.

## ధర్మశాస్తా ఆలయంలో నిత్యాన్నదానం

*కొత్తగూడెం, నవంబర్ 22 - ప్రభాతవార్త:*



18 మెట్లతో వెలిసి అపరశబరిమలగా పేరుగాంచిన రైటర్‌బస్తీలోని శ్రీధర్మశాస్తా ఆలయంలో అయ్యప్పస్వామి దీక్షా పరుల ఉచిత నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ఈ నెల 18వ తేదీ నుంచి నిర్వహిస్తున్నారు. ఆలయ చైర్మన్ డాక్టర్ నాగరాజు, ఆలయ వైస్ చైర్మన్ వీరవర్ధన్‌రావులు ప్రారంభించారు. ప్రతీరోజు సుమారు 500 మంది అయ్యప్పస్వాములకు నిత్యాన్నదానం చేస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 10వ తేదీ వరకు ఈ అన్నదానం జరగనుందని ఆలయ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి స్వామి తెలిపారు.

## ఉద్యోగుల సమస్యలపై హెచ్‌వోడీ చర్చించిన రజాక్

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 22 - ప్రభాతవార్త:*
సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సీహెచ్‌పీలో ఉద్యోగుల సమస్యలపై హెచ్‌వోడీతో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ చర్చించారు. హెచ్‌వోడీ వెంకటేశ్వర్లుతో కార్మికులకు ముఖ్యంగా పీవీకే బెల్టు సైడ్ పనిచేస్తున్న ఉద్యోగులకు టాయిలెట్స్ ఏర్పాటు చేయించాలని, డ్రింకింగ్ వాటర్, డస్ట్ సెపరేషన్ మిషన్, లారీ మానిటరింగ్ రూంలో ఏసీ ఏర్పాటు చేయాలని, ఆర్‌సీహెచ్‌పీ ఉద్యోగులందరికీ చలికోట్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌస్, కేశవరెడ్డి, నిమ్మల రాజేశ్వరరావు, నరసయ్య, గుర్రం రాజేశ్వరరావు, మహేష్, మల్లయ్య, ఆముదాల అనీల్, శ్రీనివాస్, సకినాల సమ్మయ్యలు పాల్గొన్నారు.



## తాపీ మేస్త్రీ నరేష్ మృతదేహాన్ని సందర్శించిన సాబీర్‌పాషా

*సుజాతనగర్, నవంబర్ 22 - ప్రభాతవార్త:*



సుజాతనగర్ గ్రామానికి చెందిన తిరుమలకొండ నరేష్ తాపీమేస్త్రీగా పనిచేస్తున్నాడు. రోజులాగానే విధులకు వెళ్లి పని చేస్తూ ప్రమాదశాత్తు రెండవ అంతస్తు నుంచి జారిపడి మృతి చెందాడు. అమరజీవి నరేష్ మృతదేహాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా సందర్శించి నివాళులర్పించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. నివాలులర్పించిన వారిలో పోగుల కోటేశ్వరరావు, భూక్యా దస్రు, కొమారి హనుమంతరావు, జక్కుల రాములు, కొమారి కృష్ణ, రావిశెట్టి లక్ష్మయ్య, ఆవుల రాము పాల్గొన్నారు.

**- నరేష్‌కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**



బిల్డింగ్ వర్కర్ నరేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా నాయకులు వీర్ల రమేష్ డిమాండ్ చేశారు. నరేష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పిం చారు. పూలమాలలు వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం రూ.10 లక్షలు పరిహారం ఇవ్వాలని, డబుల్‌బెడ్‌రూం ఇల్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాబా, సాధన నరసింహారావు, గురజాల శ్రీనివాసరావు, కుసుమరాజు చిన్న, నాగబండి శ్రీను, గొలుసుల సురేష్, చల్లా అశోక్, డేగ భాస్కర్, నూకల యాకయ్యలు పాల్గొన్నారు.

## ఆర్‌సీలో రిజిష్టర్ తనిఖీ చేసిన సంక్షేమసంఘం నాయకులు

*కొత్తగూడెం, నవంబర్ 22 - ప్రభాతవార్త:*
సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలో రిక్రూట్‌మెంట్ సెల్‌లో ఎగ్జిక్యూటీవ్, నాన్ ఎగ్జిక్యూటీవ్ ఉద్యోగుల ఖాళీలకు సంబంధించిన రిపోర్టులు, రూలాఫ్ రిజర్వేషన్ రోస్టర్ రిజిష్టర్లను సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం లైజన్ ఆఫీసర్లు, 9 మందితో కూడిన బృందం మంగళవారం తనిఖీ చేశారు. ఎస్సీ ఉద్యోగుల, అధికారుల పదోన్నతులకు సంబంధించిన రూలాఫ్ రిజర్వేషన్ రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీజీఎం పర్సనల్ ధన్పాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ బృందం రిజిష్టర్లను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసిందని అన్నారు. అధికారులు ఆంతోటి నాగేశ్వరరావు, మాల కొండయ్య, కలవల చంద్రశేఖర్, కనుకుల తిరుపతి, ఎంవీ రావు, యాట ఓదేలు, ఇరుగురాళ్ల శ్రీనివాస్, ఆరెపల్లి రాంచందర్, గంగరావు లింగమూర్తి ఊట్ల గణేష్, మోరె రమేష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ సంఘం రాష్ట్రమహాసభలను జయప్రదం చేయండి

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 22 - ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ సంఘం (ఇఫ్టూ) రెండవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి కందగట్ల సురేందర్, ఎదులాపురం గోపాలరావులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. దేశంలో 139 కోట్ల జనాభా ఉంటే 44 కోట్ల మంది కార్మికులు ఉన్నారని, 5 కోట్లు సంఘటిత, 39 కోట్లు అసంఘటిత కార్మికులు దేశవ్యాప్తంగా పనిచేరస్తున్నారని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేకంగా కొనసాగుతుందని, నాలుగు లేబర్ బోర్డ్స్ ద్వారా కార్మికుల హక్కులను కాలరాసిన వ్యవసాయ చట్టాలను ద్వారా రైతాంగానికి ఉరితాళ్లు పేర్చిందని, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరగొట్టిందని, రెండు ప్రభుత్వాలు అప్రజాస్వామికంగా, నిరంకుశంగా ధమనకాండ సాగిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కొక్కు సారంగపాణి, గౌని నాగేశ్వరరావు, నరేష్, వెంకన్న, ఉమ, సత్యనారాయణ, జానకీ, లాలయ్య,అజ్గర్‌లు పాల్గొన్నారు.

## సమ్మె ఒప్పందంలో రెండో ఉత్తర్వులు జారీ

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 22 - ప్రభాతవార్త:*
సింగరేణి కాంట్రాక్టు కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం జరిగిన నిరవదిక సమ్మె సందర్భంగా కేంద్ర కార్మిక శాఖ అధికారుల సమక్షంలో సింగరేణి యాజమాన్యంలో కార్మిక సంఘాలు కుదుర్చుకున్న ఒప్పందాల్లో రెండో ఉత్తర్వులను యాజమాన్యం జారీ చేసిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ తెలిపారు. యాజమాన్యం జారీ చేసిన ఉత్తర్వులను అధికారుల నుంచి స్వీకరించిన అనంతరం సింగరేణి హెడ్డాఫీస్ ఎదుట వారు సర్క్యులర్‌ను ప్రదర్శించారు. ప్రైవేట్ కన్వేయన్స్ డ్రైవర్లకు స్కిల్డ్ వేతనం చెల్లిస్తుండగా, స్కిల్డ్ వర్కర్ వేతనాలు చెల్లించాలని సేమ్మె డిమాండ్‌లో పేర్కొన్నామని, ఈ డిమాండ్లపై చర్చల సందర్భంగా యాజమాన్యం అంగీకరించిందన్నారు. కరోనాతో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.15 లక్షలు చెల్లించాలని సమ్మె డిమాండ్‌లో పేర్కొన్నామని, ఈ ఒప్పందాన్ని అమలు చేస్తూ యాజమాన్యం ఇప్పటికే జారీ చేసి అమలు చేస్తుందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం సంస్థ వ్యాప్తంగా 12 మంది కార్మికుల కుటుంబాలకు లబ్ది చేకూరిందనానరుర. ఈ కార్యక్రమంలో కాలం నాగభూషనం, ఐలయ్య, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.



# ఉచిత చేప పిల్లలు పంపిణీ




<u>*ములకలపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త :*</u> ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా మత్స్స్యకారులకు అందించే ఉచిత చేపపిల్లలను మండల పరిధిలోని మూకమామిడి ప్రాజెక్టులో మంగళవారం జిల్లా మత్స్యశాఖ అధికారి వీరన్న, జడ్పీటీసీ సున్నం నాగమణిలు వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూకమామిడి ప్రాజెక్టులో 2,25,000, రామచంద్రాపురం ఈదులవాగు చెరువులో 4,80,000, పూసుగూడెంలోని నల్లచెరువులో 1,27,500, రాళ్లవాగు చెరువులో 40,500 మూడు రకాల చేపపిల్లలను వదిలామన్నారు. మత్స్య కారుల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా ఉచితంగా చేపపిల్లలను అందచేస్తుందని, ఈ చేపపిల్లలను చెరువుల్లో పెంచి మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తమ్మిశెట్టి లక్ష్మి, కార్యదర్శి అరుణ్‌కుమార్, మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ కోటేశ్వరరావు, మండల ఇన్‌చార్జ్ ఎం.మంగరాజు, సిబ్బంది బార్గవ్, అనిల్, మూకమామిడి ప్రాజెక్టు కమిటీ అధ్యక్షుడు కీసరి వెంకటేశ్వర్లు, వట్టం శ్రీను, కొర్సా నాగేశ్వరరావు, గ్రామస్థులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

# స్కాలర్‌షిప్ ఆన్‌లైన్ పేరుతో అక్రమ వసూళ్లు

<u>*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 22 - ప్రభాతవార్త:*</u> కొత్తగూడెం సింగరేణి మహిళా జూనియర్ కాలేజీలో స్కాలర్‌సిప్ ఆన్‌లైన్ పేరుతో అక్రమ వసూళ్లను వెంటనే ఆపాలని కోటా శివశంకర్ డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ చదివే ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీలో పేద విద్యార్థుల వద్ద నుంచి స్కాలర్‌షిప్ ఆన్‌లైన్ అప్లై చేయాలనే పేరుతో ఒక్కొక్క విద్యార్థిని దగ్గర నుంచి రూ.250 వసూలు చేస్తున్నారని, ఇంటర్మీడియట్ జూనియర్ కాలేజీలో సంధ్యారాణి అనే జూనియర్ అసిస్టెంట్, రమ్య అనే జూనియర్ అసిస్టెంట్ ఇద్దరు కలిసి ప్రిన్సిపాల్ ప్రోత్బలంతో ఆన్‌లైన్ స్కాలర్‌సిప్ అప్లై పేరుతో రూ.250 వసూలు చేస్తున్నారని అన్నారు. బయట ఆన్‌లైన్ చేయించుకుంటే రూ.వంద మాత్రమే అవుతుందని, కానీ వీరు మరీ ఎక్కువగా వసూలు చేస్తున్నారని, ఫ్రీగా ఆన్‌లైన్ స్కాలర్‌షిప్ అప్లై చేయాలి లేకపోతే కనీసం వంద రూపాయలు మాత్రమే తీసుకోవాలని కానీ వీరు అసలు ధర కంటే డబుల్ వసూలు చేసి ఇబ్బందు లకు గురి చేస్తు న్నారని, వీరిపై తగిన చర్యలు తీసుకోవాలని, లేక పోతే సింగ రేణి ఎడ్యుకేషన్ సొసైటీ జీఎం కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని అన్నారు.

## వ్యాసరచన పోటీల్లో ప్రతిభ

<u>*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 22 - ప్రభాతవార్త:*</u>



తెలంగాణ రాష్ట్రంలో శ్రీసత్యసాయి సేవా ఆర్గనైజేషన్ నిర్వహించిన మండల స్థాయి వ్యాసరచన పోటీల్లో త్రివేణి విద్యార్థులు మండల స్థాయిలో మొదటి బహుమతి సాధించారు. తెలుగు విభాగంలో హాసిని మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఆంగ్లం విభాగంలో సన ఆఫ్రిన్ మండల స్థాయిలో తృతీయ స్థానం సాధించింది. వీరిని డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్‌లు అభినందించారు.

## చెకుముకిలో మండల స్థాయి మొదటి బహుమతి

<u>*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 22 - ప్రభాతవార్త:*</u>



జనవిజ్ఞాన వేదిక ఆద్వర్యంలో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి పరీక్ష 2022లో స్థానికంగా ఉన్న పలు ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ విద్యార్థులు పాల్గొనగా త్రివేణి స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపర్చారు. విశృత్, నేహాసంజన, శ్రద్దలు తమ ప్రతిభ కనపర్చి మొదటి బహుమతిని సాధించారు. వీరిని డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్‌లు అభినందించారు.

## రెజీనా కాన్వెంట్‌లో చెకుముకి పరీక్ష

<u>*పాల్వంచ, నవంబర్ 22 - ప్రభాతవార్త:*</u>



పాల్వంచలోని రెజీనా కాన్వెంట్‌లో మంగళవారం మండల స్థాయి చెకుముకి పరీక్షను నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. బొల్లోరిగూడెం హైస్కూల్ ప్రథమ బహుమతి, నాగారం హైస్కూల్ ద్వితీయ బహుమతి, జగన్నాథపురం హైస్కూల్ తృతీయ బహుమతి, బొల్లోరిగూడెం హూస్కూల్, పాతపాల్వంచ హూఐస్కూల్, ఉల్వనూరు ఆశ్రమ ఉన్నత పాఠశాలలు బహుమతులు సాధించారు. ప్రైవేట్ విభాగంలో డీఏవీ స్కూల్ ప్రథమ బహుమతి, రెజీనా కాన్వెంట్ ద్వితీయ స్థానం, నారాయణ కాన్సెప్ట్ స్కూల్ తృతీయ బహుమతులు పొందాయి.

## గిరిజన గ్రామాల్లో పోడు గ్రామసభలు

<u>*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 22 - ప్రభాతవార్త:*</u> సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుల ఆదేశాల మేరకు మండలంలో పోడు గ్రామసభలను మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ భూక్యా సోనా అధ్యక్షతన మండలంలోని రేగళ్ల, ఉయ్యాల బడవా, కొత్తూరు హ్యాబిటేషన్లలో పాల్గొని ప్రభుత్వం రైతుల సోదరులకు పోడు భూములకు హక్కు పత్రాలు వచ్చే విధంగా సర్వే చేయించిందని అన్నారు. ప్రభుత్వం రైతు పక్షపాతి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు భద్రి, రత్ని, ఉప సర్పంచ్ వెంకటి, ఎఫ్ఆర్‌సీ కమిటీ మెంబర్లు, స్పెషల్ ఆఫీసర్లు, సెక్రటరీలు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.






## పరిసరాలపరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలి

<u>*చుంచుపల్లి, నవంబర్ 22 - ప్రభాతవార్త:*</u>



మండలంలోని పెనుబల్లి పంచాయతీలో వరల్డ్ వన్ యునైటెడ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఆరెల్లి శ్రీనివాస్ పాల్గొని ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, మానవ హక్కుల పట్ల, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. కారం జాన్, శివకుమార్, రవీందర్, పాల్గొన్నారు.

## మండలంలో పోడు గ్రామసభ

<u>*చుంచుపల్లి, నవంబర్ 22 - ప్రభాతవార్త:*</u>



మండలంలోని పెనగడప పంచాయతీ చంద్రుకుంట గ్రామంలో పోడు భూముల సర్వే అనంతరం గ్రామసభను మంగళవారం నిర్వహించారు. ధరఖాస్తు చేసుకున్న 92 క్లైమ్ దారులపై సర్పంచ్ మాలోత్ కళావతి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో మండల తహసీల్దార్ వనం కృష్ణప్రసాద్, పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ, ప్రత్యేక అధికారిణి శబానా బేగం, ఫారెస్టు బీట్ ఆఫీసర్ జ్యోతి, కల్యాణి, సాగర్, ఆర్ఐ, ఎఫ్ఆర్‌సీ కమిటీ చైర్మన్ నాగేంద్రబాబు, పంచాయతీ కారర్యదర్శులు హనుమంతు, రఘు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విలేఖరికి చేయూత అందించిన ప్రెస్‌క్లబ్

<u>*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 22 - ప్రభాతవార్త:*</u> లక్ష్మీదేవిపల్లి మండల ప్రెస్‌క్లబ్ విలేఖరికి చేయూతను అందించింది. గాయపడి చికిత్స పొందుతున్న పాషాకు మేమున్నామంటూ ధైర్యం చెప్పారు. తన కుటుంబ అవసరాల కోసం నిత్యావసర వస్తువులను అందించి వెన్నుదన్నుగా నిలిచారు. మండలంలోని సూర్యా పత్రిక విలేఖరిగా పనిచేస్తున్న పాషా ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స అనంతరం ఇంట్లో ఉంటున్నారు. దీంతో మంగళవారం సాయంత్రం మండల విలేఖరులు అందరూ కలిసి వంద కేజీల బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులను జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ చేతుల మీదుగా అందించారు. ఈకార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బానోత్ వీరు నాయక్, వైస్ ప్రెసిడెంట్ సంపత్, కార్యదర్శి శంకర్ బాదావత్, కోశాదికారి తారక్, సూర్య బ్యూరో షఫీ, రాము పాల్గొన్నారు.



# అర్హులందరికి పోడు పట్టాలు అందజేస్తాం




అశ్వాపురం,నవంబర్22,ప్రభాతవార్త.

దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పోడు పట్టాలు జారీ చేస్తామని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం తుమ్మలచెరువు గ్రామ పంచాయితీలోని రైతువేదికలో సర్పంచ్ బండ్ల సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన పోడు గ్రామసభకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ గిరిజనులు సాగుచేసిన భూమి ఫారెస్ట్‌కు సంబంధించినదైతే పోడు పట్టా, రెవెన్యూకు సంబంధించిన భూమి అయితే ధరణి యాప్ ద్వారా పట్టాలు జారీ చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఫారెస్ట్, రెవెన్యూ, ట్రైబల్ వెల్ఫేర్, పోలీస్ ఆశ్వర్యంలో జరుగుతున్న పోడు సర్వేలు ముగింపుదశకు చేరుకున్నాయని, ఎంతో పారదర్శకంగా జరుగుతున్నాయని, ఎవరూ ఎలాంటి అందోళనలు చెందాల్సిన అవసరంలేదని తెలిపారు. తుమ్మలచెరువు మాజీ సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా తాతల, తండ్రుల నుండి మాకు సంక్రమించిన భూములు ప్రస్తుతం ధరణి యాప్‌లో రావడంలేదని దీంతో బ్యాంకుల ద్వారా రుణాలు పొందలేక పోతున్నామని తెలుపగా, స్పందించిన కలెక్టర్ రెవెన్యూ, ఫారెస్ట్ అధికారుల ఉమ్మడి సర్వే అనంతరం మీ అనుమానాలు తేటతెల్లం అవుతాయని, పట్టా ఎలాపొందినా హక్కులు సమానంగానే వుంటాయన్నారు. తుమ్మలచెరువు పంచాయితీలోని కుర్వాపల్లికొత్తూరులో 711దరఖాస్తులకు 700, తుమ్మలచెరువు గ్రామంలో 736దరఖాస్తులకు 690 సర్వే పూర్తయినట్లు ఎఫ్ఆర్‌సీ చైర్మన్ చాపా ముత్తయ్య, పంచాయితీ కార్యదర్శి తెలిపారు. పోడుగ్రామసభలో జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, ఎంపీపీ ముత్తినేని సుజాత, ఎంపీటీసీ తాటి పూజిత, ఆర్‌డీఓ రత్నకుమారి, తహశీల్దార్ వి సురేష్‌కుమార్, ఎంపీడీఓ వరప్రసాద్, డీఎఫ్ఓ, ఫారెస్ట్, రెవెన్యూ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, పోడుసాగుదారులు పాల్గొన్నారు.

# మాధారంలో పోడు సర్వే గ్రామసభ రసాబాస

**-గ్రామపంచాయతీ కార్యాలయం గేటుకు తాళం**

**-అటవీశాఖ అధికారులు కావాలనే సర్వే చేయలేదు**

**-పోడుదారుల సర్వే గ్రామ సభలో నిరసన**



ములకలపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త :

పోడు భూముల సర్వే గ్రామసభ మాధారంలో రసాబాసగా జరిగింది. పోడు భూములను సర్వే చేయలేదని కొందరు సాగుదారులు గ్రామసభలో నిరసన వ్యక్తం చేయడంతో పాటు పంచాయతీ కార్యాలయం గేటుకు తాళం వేసిన సంఘటన మంగళవారం మాధారం పంచాయతీ కార్యాలయం వద్ద చోటుచేసుకుంది. అటవీశాఖ అధికారులు కావాలని మా భూముల్లో సర్వే చేయలేదని మండిపడ్డారు. ఈ గ్రామసభలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబులు మాట్లాడుతూ 2005కు ముందు నుంచే పోడు భూమి సాగుచేస్తుండగా అటవీ అధికారులు మాత్రం కుంటిసాకులు చెబుతూ మాధారంలో సర్వే చేయ కుండా అడ్డుకున్నారని, ఈనెల 17వ తేదీన నోటీసులు ఇచ్చి సర్వేకు వస్తామని చెప్పి రోజులు గడిచినా సర్వే చేయకుండా అడ్డుపడ్డారని, దీనివెనుక అటవీశాఖ అధికారుల ఆంతర్యమేమిటో అర్ధంకావడంలేదని ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉన్న పోడు భూముల్లో గొడవలు సృష్టించేది అటవీశాఖ అధికారులేనని, తక్షణమే పోడు సర్వే చేపట్టాలని, లేనిపక్షంలో అధికారులను కదలనీయబోమని సుమారు 5 గంటలు పంచాయతీ కార్యాలయం గేటుకు తాళం వేసి బైఠాయించారు. ఈ విషయం తెలుసుకున్న తహశీల్దార్ వీరభద్రం అక్కడకు చేరుకుని సాగుదారులతో మాట్లాడి మీ పోడు భూముల్లో బుధవారమే సర్వే చేయిస్తామని సభలో తీర్మానం చేయగా సాగుదారులు శాంతించి నిరసనను విరమించారు.



ఈ గ్రామసభలో నాయకులు ఊకంటి రవికుమార్, చనగాని వినోద్, కూరం ప్రభాకర్, సిద్ధిని రమణ, కూరం రాము, వెంకటమ్మ, పద్మ, పోడుసాగుదారులు పాల్గొన్నారు.

# చెట్ల ప్రేమికుడు శ్రీనివాసరావు ఇక లేరు

**- చెట్లు అన్ని చిన్నబోయినాయి**

**- అడివంత అగోరిస్తుంది**

**- అధికారుల ప్రశంసలన్నీ ఆయనవే..**

**అవార్డులన్నీ ఆయనకే సొంతం**

చంద్రుగొండ, నవంబర్ 22 - ప్రభాతవార్త:

రేంజర్ చలమల శ్రీనివాసరావు చంద్రుగొండ ఎఫ్ఆర్‌వోగా మూడు సంవత్సరాల కాలంలో ఆయన ఆధ్వర్యంలో అడవులను కాపాడుతూ వందల ఎకరాల ఫారెస్టు భూములను కాపాడుతూ ఆక్రమణకు గురవుతున్న భూములను స్వాధీనం పర్చుకుంటూ దాదాపు 80 శాతం రికవరీ చేస్తూ ప్లాంటేషన్‌లో మొక్కలు నాటారు. అధికారులతో శభాష్ శ్రీనివాసరావు అంటూ కలెక్టర్ పలుమార్లు ఆయనకు ప్రశంస పత్రాలతో పాటు ఉత్తమ అవార్డులు అందుకోవడంతో పాటు రాష్ట్రస్థాయి అవార్డు అందుకునే ఉత్తమ ఆఫీసర్‌గా ఆయనకి ఎవరూ సాటిలేరు. అదే విధంగా ప్రజా ప్రతినిధులతో పాటు గ్రామస్తులను భాగస్వాములను చేసుకుంటూ చెట్లను నరకకుండా చెట్లు విలువలను తెలుపుతూ అవగాహణ చేస్తూ ప్రజలకు దగ్గరవుతూ తన విధులు నిర్వహిస్తూనే వారి సిబ్బందిని కాపాడుకుంటూ మండలంలో మంచి ఆఫీ సర్‌గా పేరు పొందారు. ఆయన మృతి చెందడంతో అడివంత గొల్లుమంది. చెట్లన్ని చిన్న బోయినాయి. సిబ్బంది చిన్నాభిన్నం. మండలం అంతా చిన్నబోయింది మండల ప్రజలు మంచి ఆఫీసర్‌ని కోల్పోయామని మనోవేదనకు గురై శ్రీనివాసరావు ఆత్మకు శాంతి చేకూరాలని మండలంలోని పలు రాజకీయనాయకులు ప్రజా ప్రతినిధులు, అధికారులు కోరుతున్నారు.


పోకలగూడెం బీట్ పరిధిలో అడవిలో పనులు పరిశీలిస్తున్న రేంజర్ శ్రీనివాసరావు( ఫైల్ ఫోటో )

# గురుకులం పార్ట్‌టైం ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

**- ట్రైటా రాష్ట్ర అధ్యక్షుడు రిషికేష్ కుమార్**

భద్రాచలం, నవంబర్ 22 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న పార్ట్‌టైం టీచర్లు, అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని తెలంగాణ ట్రైబల్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్ టీచర్స్ అసోసియేషన్ (ట్రైటా) రాష్ట్ర అధ్యక్షుడు రిషికేష్ కుమార్ వెల్లడించారు. భద్రాచలంలో మంగళవారం జరిగిన గిరిజన గురకులం పార్ట్‌టైం టీచర్లు, లెక్చరర్ల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దాదాపు 20 ఏళ్ల నుంచి పనిచేస్తున్న గురుకులం పార్ట్‌టైం టీచర్లు, లెక్చరర్లను గుర్తించి వారికి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన కోరారు. తమ యూనియన్ తరపున వారికి సంపూర్ణ మద్దతు తెలిపి వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవదాసు, రీజినల్ వైస్ ప్రెసిడెంట్ గామయ్య, నాన్ టీచింగ్ స్టాఫ్ జిల్లా అధ్యక్షుడు కొట్టెం నరేందర్, భద్రాచలం గిరిజన గురుకులం పార్ట్‌టైం టీచర్స్, లెక్చరర్స్ పాల్గొన్నారు.

# ఫారెస్టు రేంజర్ శ్రీనివాసరావు మృతికి మంత్రి సత్యవతిరాథోడ్ సంతాపం

కొత్తగూడెం, నవంబర్ 22 - ప్రభాతవార్త:

జిల్లాలోని చంద్రుగొండ మండలం ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ చలమల శ్రీనివాసరావు మృతి పట్ల రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమశాఖల మంత్రి సత్యవతిరాథోడ్ సంతాపం వ్యక్తం చేశారు. ఎర్రబోడు బెండాలపాడు శివారు అటవీ ప్రాంతంలో ఎఫ్ఆర్‌వో శ్రీనివాస్‌పై గొత్తికోయలు దాడిని మంత్రి ఖండించారు. సీఎం కేసీఆర్ పోడు భూముల సమస్య పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుంటే... విధి నిర్వహణలో ఉన్న అధికారులపై దాడులు చేయడం సరికాదన్నారు. ఎఫ్ఆర్‌వో శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు మంత్రి సత్యవతి తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు. శ్రీనివాసరావు ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుని ప్రార్ధించారు. అటవీ ఆక్రమణలను సహించేది లేదని, అక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**- కలెక్టర్ అనుదీప్ సంతాపం**

ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరావు మృతికి జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ సంతాపం వ్యక్తం చేశారు. ఎర్రబోడు సమీపంలో ఎఫ్ఆర్‌వోపై పోడు సాగుదారులు కత్తులు, గొడ్డళ్లతో దాడి చేయడం హేయమైన చర్య అని, ఈ దాడిలో రేంజర్ తీవ్రంగా గాయపడి మృతి చెందడం చాలా బాధాకరమని, నాటిన మొక్కలు తొలగించేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తులను అడ్డుకునేందుకు వెళ్లిన ఎఫ్ఆర్‌వోపై దాడి చేయడం సరికాదని అన్నారు. విధి నిర్వహనలో అసువులు బాసిన బాడిస శ్రీనివాస్ కుటుంబానికి జిల్లా యంత్రాంగం తరపున సహాయ సహకారాలు అందిస్తామని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని , వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

# ఆశ్రమ పాఠశాల విద్యార్థి అదృశ్యం

సుజాత నగర్ ప్రభాతవార్త :



ఎనిమిదో తరగతి చదువుతున్న బాలుడు అదృశ్యమైన సంఘటన మండల పరిధిలో కొయ్యగూడెం ఆశ్రమ పాఠశాలలో చోటుచేసుకుంది. పాఠశాల సిబ్బంది, ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు మంగళవారం అదృశ్యం కేసు నమోదు చేశారు. జూలురుపాడు మండలం గుండెపుడి పంచాయతీ వీరభద్రపురం గ్రామానికి చెందిన చీమల కిరణ్ తేజ కొయ్యగూడెం ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 16వ తేదిన టిఫీన్ సమయంలో కనిపించిన బాలుడు అప్పటి నుండి కనిపించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.




## శ్రీముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇల్లందుకు చెందిన అనుగోజు నవాకాంత్, శ్రీలక్ష్మి దంపతులు వారి కుటుంబసభ్యులు ఇచ్చిన నూతన పట్టువస్త్రాలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు చుక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ గుడిలో వంటశాల నిర్మాణానికి ఆర్థికసాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయ ఆవరణలో వంటశాల నిర్మాణానికి భద్రాచలం పట్టణానికి చెందిన సుదిరెడ్డి శ్రీనివాసరెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు సూదిరెడ్డి శైలజ, కుమారుడు సాయిరామకృష్ణారెడ్డి రూ.50,001లు దేవాలయ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డికి మంగళవారం అందించారు. ప్రతి మంగళవారం అమ్మవారి దేవాలయంలో భక్తులు దేవస్థానం తరుపున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఉపయోగపడేలా వంటశాల నిర్మాణానికి ఈ ఆర్థికసహాయాన్ని దేవాలయానికి అందిస్తులు దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మారాయిగూడెం గ్రామం వద్ద ట్రాక్టర్ బోల్తా

### -పలువురికి గాయాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని మారాయిగూడెం గ్రామం వద్ద మంగళవారం ట్రాక్టర్ బోల్తా కొట్టిన సంఘటనలో పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి .. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చింతూరు మండలం అల్లిగూడెం గ్రామానికి చెందిన సుమారు 40 మంది ట్రాక్టర్‌పై దుమ్ముగూడెం మండలం దబ్బనూతులకొత్తూరు గ్రామానికి కర్మలకు వెళ్తుండగా మార్గమధ్యలో మారాయిగూడెం గ్రామంలో మూల మలుపు వద్ద ట్రాక్టర్ ట్రక్కు బోల్తా కొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న అందరూ కిందపడ్డారు. దీంతో సుమారు 15 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా భద్రాచలం, చింతూరు తరలించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు.

# మండల స్థాయి చెకుముఖి పోటీలు

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం గవర్నమెంట్ ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి చెకుముఖి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు భద్రాచలం మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీరజ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ భద్రయ్య పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు బాల్య దశ నుంచి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, మూఢనమ్మకాల పట్ల ఎదిరించే అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అనంతరం భద్రాచలం జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు అల్లాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ముఖ్యంగా సైన్స్ పట్ల అవగాహనను కలిగి ఉండాలని సూచించారు. అనంతరం జక్కిరెడ్డి, మెడికల్స్ శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ పోటీలలో గవర్నమెంట్ పాఠశాలల నుంచి ఇంగ్లీష్ మీడియం విభాగంలో జ్యోతిబాయ్ పూలే పాఠశాల, గవర్నమెంట్ ఉన్నత పాఠశాల తెలుగు మీడియం విభాగంలో ప్రథమ స్థానాన్ని గెలుచుకున్నారు. ప్రైవేటు పాఠశాలల నుంచి ఇంగ్లీష్ మీడియం భాగంలో రూపా స్కూల్, తెలుగు మీడియం నుంచి సాధన స్కూల్ ప్రథమ స్థానం సాధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, జట్టి పద్మ, పి.సాయి, నాగరాజు, పి.సతీష్, బాసు, చెరుకూరి స్వాతి, జ్యోతి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# పోడు భూముల సర్వేలో పారదర్శకత లోపం

### -బీఎస్పీ మండల అధ్యక్షులు సరియం భీమ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు హక్కు పత్రాలు కేటాయింపు చేసే ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న పోడుభూముల సర్వేలో పారదర్శకత లోపం కనపడుతుందని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సరియం భీమ్ ఆరోపించారు. మండలపరిధిలోని అంజిపాక గ్రామంలో పోడు భూముల సర్వే పారదర్శకంగా జరగడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఏర్పాటు చేసిన ఫారెస్ట్ రైట్స్ కమిటీకి ఎటువంటి సమాచారం లేకుండా గ్రామసభలు నిర్వహించడం సరైన పద్ధతి కాదని, గ్రామంలో రైతులకు, పోడు భూములకు సంబంధించిన కేసుల్లో ఉన్నవారికి సమాచారం లేకుండా సర్వే చేయడం అన్యాయమని అన్నారు. 2008లో 70 మందికిపైగా రైతులపై కేసులు నమోదు చేశారని, వారికి కూడా సమానమైన భూ పంపిణీ జరగాలని రైతుల పక్షాన బహుజన సమాజ్ పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తుందని ఆయన ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు.

## వాహనాల వేలంపాట కార్యక్రమం విజయవంతం

భద్రాచలం(క్రైం), ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో జిల్లా అధికారి జానయ్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన వాహనాల వేలం పాట కార్యక్రమం విజయవంతమైంది. ఈ వాహనాల వేలంపాటలో ఐదు లక్షల ఆదాయం సమకూరింది. వివిధ కేసుల్లో సారాయి తరలిస్తూ పట్టుబడిన వాహనాలు ఆటోలు, ద్విచక్ర వాహనాలు మంగళవారం వేలంపాట నిర్వహించగా ఈ ఆదాయం సమకూరినట్లు భద్రాచలం ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ రహీమున్నీసా తెలియజేశారు.

## మున్సిపాలిటీలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

### - అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

కొత్తగూడెం మున్సిపాలిటీ, నవంబర్ 22 - ప్రభాతవార్త:

కొత్తగూడెం - పాల్వంచ మున్సిపాలిటీలను జంట నగరాలుగా అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 24,32,20,21,35,2 వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. సుమారు రూ.3 కోట్ల వ్యయంతో 14వ ఫైనాన్స్, డీఎంఎఫ్ నిధుల కింద చేపట్టిన సీసీ డ్రైన్లు, సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, చైర్‌పర్సన్ సీతాలక్ష్మీ, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, అన్వర్‌పాషా, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన జడ్పీటీసీ శ్రీలత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామంలో జడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు. ఇందులో భాగంగా మొరంపల్లి బంజర పంచాయతీలోని పెరం మహేంద్ర రెడ్డి రూ.5800, ఎస్‌సీ కాలనీకి చెందిన పిల్లి బాయమ్మకి రూ.28000 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, బంజర గ్రామ అధ్యక్షులు కైప కనేందర్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు చేతుల వీర్రాజు, మేడం లక్ష్మీనారాయణరెడ్డి, వార్డు మెంబర్ పద్మ, సుబ్బరామిరెడ్డి, శనగ బాబు, పిల్లి లాలయ్య, శనగ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## టిబి రోగులకు న్యూట్రిషన్ కిట్లు అందించిన డా.అప్పయ్య



**ములుగు, నవంబర్ 22, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు పిలుపుమేరకు భరోసా, నిక్షయ మిత్ర కార్యక్రమంలో టీబీ రోగులకు డిఎంఅండ్‌హెచ్ఓ డా. అప్పయ్య తన స్వంత ఖర్చులతో న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ న్యూట్రిషన్ కిట్లను ములుగు జడ్పీ జడ్పీ సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య, ప్రజాప్రతినిధుల సమక్షంలో అందజేశారు. జిల్లాలోని గోవిందరావుపేట, పస్రా, రాయినిగూడెం, తాడ్వాయి, వెంకటాపూర్, ములుగు, కొడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల రోగులకు అందించారు. ఈ న్యూట్రిషన్ కిట్‌లలో 30 కోడి గుడ్లు, ఒక కిలో నూనె, రెండు కిలోల పప్పు, 5 కిలోల బియ్యం ఉంటాయి. ఈ కిట్లు అయిపోయిన తరువాత ఆరునెలల వరకు మళ్లీ అందించనున్నారు. అనంతరం జిల్లా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు డా. అప్పయ్య మీరు కూడా టిబి రోగులకు భరోసా కల్పించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో టిబి నియంత్రణ అధికారి డా. రవీందర్, డెమా తిరుపతయ్య, హెచ్.ఇ సంపత్, భాస్కర్, డిపిపిఎం సమ్మయ్య, ఎస్‌టిఎస్ రాజు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ఆర్‌టీసీ రీజినల్ మేనేజర్ శ్రీలత

**జనగామ టౌన్, నవంబరు22 ప్రభాతవార్త :** జనగామ ఆర్‌టీసీ కార్మికుల సమస్యల పరిష్కారమే తన మొదటి లక్ష్యమని రీజినల్ మేనేజర్ శ్రీలత తెలిపారు. జనగామ ఆర్‌టీసీ డిపోను మంగళవారం రీజినల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటిసారిగా శ్రీలత సందర్శించి కార్మికుల సమస్యలపై డీఎం జ్యోత్స్న తదితర అధికారులనుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా రీజినల్ మేనేజర్ శ్రీలత మాట్లాడుతూ తాను అంతకుముందుగా జనగామ డిపో మేనేజర్‌గా పనిచేశానని అప్పటినుంచి జనగామ ఆర్‌టీసీ డిపోతో అనుబంధం ఉందని, ఇక్కడ పనిచేస్తున్న కార్మికులతో అందరితో కలిసి పనిచేసిన బాంధవ్యంను వ్యక్తంచేశారు. రీజినల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆర్ఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదట జనగామ డిపోలో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికుల సమస్యలను తనస్థాయిలో పరిష్కరించేందుకు కృషిచేస్తానని తెలిపారు. కాగా, డిపోలో చిన్న సమస్యలు ఉన్నట్లు వాటి పరిష్కారానికి డీఎం పరిష్కరించేందుకు కృషిచేస్తున్నట్లు తెలియచేశారు. అలాగే కార్మికుల సమస్యల అనంతరం ప్రయాణీకుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో డిపో మేనేజర్ జ్యోత్స్న ఇతర అధికారులు పాల్గొన్నారు.



## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**మహబూబాబాద్, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో బాధితులను ఆకర్షించడానికి ఈ మెయిల్స్ ద్వారా గాని, మెసేజ్‌ల ద్వారా గాని సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలు చేపడుతున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో సినిమాలు రిలీజ్ అయిన కొద్ది రోజుల్లోనే ఓటిటి ప్లాట్‌ఫామ్‌లోకి వచ్చేస్తున్నాయని, ప్రజలు వాటికి బాగా అలవాటు పడుతున్నారని, ఇదే అదునుగా చేసుకొని సైబర్ నేరగాళ్లు నేరాలు చేయడానికి ప్రయత్నిస్తారన్నారు. అదేవిధంగా ఓటిటి సబ్‌స్క్రిప్షన్ అయిపోయిందని దానిని రెన్యువల్ చేసుకొనమని ఒక లింక్ పంపించి ఒకవేళ మీరు గాని ఆ లింకు మీద క్లిక్ చేస్తే మీ ఖాతాలో ఉన్న నగదు మాయం చేస్తారన్నారు. అంతేకాక మీ మెయిల్స్‌కి కూడా లింక్ పంపించి దాని ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనమని చెప్తే మీరు డౌన్‌లోడ్ చేసుకుంటే మాల్వేర్ (వైరస్) ద్వారా మీ కంప్యూటర్‌లో ఉన్న డేటాను మొత్తం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇటువంటి నేరాలు మీకు జరిగి సైబర్ నేరస్తుల చేతిలో



మోసపోయినట్లయితే వెంటనే గంటల వ్యవధిలోనే ఎన్‌సిఆర్‌పి పోర్టల్ ద్వారా లేదా హెల్ప్‌లైన్ నెం. 1930, 100, 112 ని సంప్రదించాలన్నారు.

## సర్వసభ్య సమావేశాలకు అధికారులు విధిగా హాజరు కావాలి

- వాజేడు వెంకటాపురం మండలాల గ్రంధాలయాలకు నిధులు మంజూరు
- మలుగు జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయాలి
- అధికారులకి, ప్రజాప్రతినిధులకి మార్గనిర్దేశనం చేసిన ఎమ్మెల్సీ
- జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం

**ములుగు, నవంబర్ 22, ప్రభాతవార్త**

సర్వసభ్య సమావేశానికి అధికారులు విధిగా హాజరు కావాలని జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ అన్నారు.జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ అధ్యక్షతన జెడ్పీ సర్వసభ్య సమావేశం జరుగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాత మధు హాజరు కాగా ముఖ్యంగా వైద్య ఆరోగ్య జిల్లా గ్రామీణ అభివృద్ధి రోడ్లు అభివృద్ధి భవనాలు విద్య మిషన్ భగీరథ విద్యుత్ జిల్లా సహాకార వ్యవసాయ భూగర్బ గనుల శాఖ తదితర శాఖలతో చర్చించారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రగతి నివేదికలో బాగంగా ఆరు విడతల్లో ఎంత సర్వే జరిగిందని రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన టీ డయాగ్నస్టిక్ సెంటర్ భాగంగా ములుగులో కూడా ఒకటి ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలోని 30 వేల మంది రోగులకు ఇప్పటి వరకు నిర్వహించడం జరిగిందని నిక్షయ్ మిత్ర అనే టీబీ రోగుల కోసం ఏర్పాటు చేసిన న్యూట్రిషన్ హోం ఐసోలేషన్ కిట్ల పంపిణీ జరుగుతుందని అన్నారు.డీ సీహెచ్ జెడ్పీ సర్వసభ్య సమావేశాలకు విధిగా హాజరు కావాలని సూచించారు.జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు, భవనాల ప్రగతి నివేదికలో భాగంగా వరద ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్ల కోసం అభివృద్ధి పనులకు నివేదికలు పంపాలని అధికారులకు తెలిపారు.విద్యాశాఖ ప్రగతి నివేదికలో భాగంగా జెడ్పీ సమావేశానికి ఎజెండాను ముందుగా సమర్పించాలని,సర్వసభ్య సమావేశం జరిగే టప్పటికీ విద్యాశాఖకు సంబందించిన సమగ్ర సమాచారాన్ని జెడ్పీకి సమర్పించక పోవడంతో కలెక్టర్ కృష్ణ ఆదిత్య, సభ్యులు జెడ్పీ సమావేశాలకు ముందుగా సమాచారం అందజేయని అధికారులకు నోటీసులు అందించాలని జెడ్పీ సీఈఓను అదేశించారు.మిషన్ భగీరథ ప్రగతి నివేదిక తెలిపిన అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధుల గ్రామాలలో లీకేజీలు లేకుండా చూడాలని ప్రజలకు రోడ్లపై అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే వేసవి కాలంలో త్రాగునీటి సమస్య ఎదురు కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ శాఖ సమీక్షలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న నిరంతర కరెంట్ గ్రామాలలో నివాస గృహాలపై నుండి వెళ్లే విద్యుత్ తీగల వల్ల ప్రజలకు జరిగే అసౌకర్యాన్ని గుర్తించి వాటిని సరిచేయాలని శాఖ అధికారులకు సూచించారు. డీఆర్డీఏ పరిధిలో దాన్యం కొనుగోలు కమీషన్ల చెల్లింపుల్లో జాప్యం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. డీఆర్డీఏ శాఖపై వివిధ పత్రికల్లో వస్తున్న కథనాల గురించి ప్రజా ప్రతినిధులు వివరణ అడగగా కలెక్టర్ స్పందిస్తూ పీఓ ఐటీడీఏతో విచారణ జరిపిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాత మధు మాట్లాడుతూ నూతన పద్ధతులను అవలంభించి అభివృద్ధి పథంలో నడవాలని, ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు కలిస్తేనే ప్రభుత్వం సజావుగా సాగుతందని,ప్రజా ప్రతినిధులు ప్రజలకు జవాబుదారు తనంగా ఉంటూ ప్రభుత్వ అధికారులచే ప్రజలకు అనుసంధాన కర్తలుగా వ్యవహరించాలని అన్నారు.అభివృద్ధిలో భాగంగా చిన్న చిన్న పొరపాట్లు జరిగితే సమన్వయంతో పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రసూన రాణి, జిల్లాలోని అన్ని మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## బ్యాంకుల ద్వారా ప్రజలకు విస్తృత సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త:** జిల్లాలోని మహారాష్ట్ర బ్యాంకు కార్యకలాపాలు మరింతగా విస్తృతం చేసి ప్రజలకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాలు ఎదురుగా ఏర్పాటు చేసిన మహారాష్ట్ర బ్యాంకును లీడ్ బ్యాంకు మేనేజర్, బ్యాంకు అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలలో అర్హులైన వారికి ఋణాల ప్రక్రియను వేగవంతం చేసి నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్ధారు నాగభవాని, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ మూర్తి, మహారాష్ట్ర బ్యాంకు రాష్ట్ర ఉపసంచాలకులు జి . అనంత్ కుమార్, మహారాష్ట్ర బ్యాంకు మేనేజర్ బి. సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకిలో గిరిజన బాలికల ప్రతిభ



**గూడూరు, నవంబర్ 22, ప్రభాతవార్త**

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలస్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్టులో పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన గిరిజన బాలికల ఆశ్రమోన్నతపాఠశాల బాలికలు తమ ప్రతిభను ప్రదర్శించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. గూడూరు బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్టులో మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా తెలుగు మీడియం విభాగంలో బాలికల ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన బి.రమ్య, బి.పూజ, జె.వైష్ణవిలు, ఇంగ్లీష్ మీడియం విభాగంలో మండలంలోని పొనుగోడు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన బి.వెంకటేష్, బి.జశ్వంత, జి.వేణుకుమార్‌లు మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని జెవివి అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ పులుసం సాంబయ్య, సోమ రవిలు తెలిపారు. ఈనెల 27న జరిగే జిల్లాస్థాయి పోటీలకు వీరు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా బాలుర హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విజేతలకు సర్టిఫికెట్లు అందజేసారు. ఈ కార్యక్రమంలో చెకుముకి కన్వీనర్ కాక నర్సయ్య, హెచ్ఎం కాంతారావు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా తమ పాఠశాల బాలికలు జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్ల గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాల హెచ్ఎం సాయిబాబాతో పాటు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసారు.

## జాతీయ ఆయుర్వేద దినోత్సవంలో పాల్గొన్న మేయర్ దంపతులు

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

జాతీయ ఆయుర్వేద దినోత్సం సందర్భంగా మంగళవారం ఆయుర్వేద వైద్యం ఆల్టర్నేటివ్ (ఏ.వి.వి.ఏ) కాకాజీ కాలనీ, హన్మకొండలో ఏర్పాటు చేసిన వైద్య విద్య సంభాష గృహ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భగవాన్ ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని సమాజ శ్రేయస్సు కోసం ధన్వంతరి హోమం నిర్వహించడం అభినందనీయమని ఈ తరహా హోమం ఇటీవలి కాలంలో తొలిసారిగా నగరంలో నిర్వహించడం జరిగిందని, భావితరాలు ఆయుర్వేద వైద్య విధానం పట్ల అవగాహణ కలిగి ఉండాలన్నారు. ఆస్పత్రి సీఈఓ చిలువేరు రవీందర్, ఆయుర్వేద డాక్టర్ సురేష్ , రిటైర్డ్ ఏ.డి . డాక్టర్ సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

## జేకే-5 ఓసీ ఎక్స్‌టెన్షన్‌ను సందర్శించిన అటవీశాఖ అధికారులు



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియా జేకే-5 ఓసీ ఓపెన్‌కాస్ట ఎక్స్‌టెన్షన్‌ని మంగళవారం అటవీశాఖ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫారెస్ట్ డైవర్షన్ ల్యాండ్ ఇన్స్‌స్పెక్షన్ కొరకు వచ్చామని, పూసపల్లి ఏరియాలోని ఫారెస్ట్ డైవర్షన్ భూమిని సింగరేణి జీఎం ఎం.షాలేమురాజు, సింగరేణి సిబ్బంది, అటవీశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో తనిఖీ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పిసిపిఎఫ్ ఎంసీ పర్గెన్, నోడల్ ఆఫీసర్ ధారావత్ భీమా, సీసీఎఫ్ డీఎఫ్‌వో విక్రమ్‌సింగ్, ఇల్లెందు ఎఫ్‌డీవో నీరజ్, అడ్వైజర్ ఫారెస్ట్రీ సురేంద్రపాండే, జీఎం ఎస్టేట్ రవిప్రసాద్, ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు, ఎస్‌వోటూ జీఎం బండి వెంకటయ్య, సర్వే అధికారి బాలాజీనాయుడు, ఎస్టేట్ అధికారి శివకుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏరియా కమ్యూనికేషన్ సెల్ కోఆర్డినేటర్‌కు కెమెరా అందజేత



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమలతో పోల్చితే సింగరేణి సంస్థలో మంచి పనితీరుతో పాటు అద్భుతమైన ప్రజా సంబంధాల కార్యకలాపాలు కొనసాగాలని వాటిని మరింత పరిపుష్టం చేసేందుకు సింగరేణి యాజమాన్యం అన్ని ఏరియాల్లోని క్యూనికేషన్ సెల్ కోఆర్డినేటర్లకు అత్యాధునిక సాంకేతికత కలిగిన కెమెరాలను అందజేశ్యారు. అందులో భాగంగా ఇల్లెందు ఏరియాలో కేటాయించిన కెమెరాను మంగళవారం జీఎం ఎం.షాలేమురాజు చేతుల మీదుగా కమ్యూనికేషన్ సెల్ కోఆర్డినేటర్ ఆఫీసర్‌కు అందజేశారు. జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ పబ్లిక్ రిలేషన్స్, కమ్యూనికేషన్స్‌లో ఎంతో ముందు ఉన్నారని, ప్రింట్ మీడియాతో పాటు సొంతంగా సింగరేణి స్రవంతి పేరుతో టీవీ చానల్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియా, ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్‌లను సమర్థవంతంగా వినియోగించుకుంటూ కంపెనీ సమాచారాన్ని పారదర్శకంగా అందించడంతో పాటు కంపెనీ పేరును ఇనుమడింప చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎంఫైనాన్స్ రామచంద్ర, డీజీఎం వర్క్‌షాప్ నరసింహారావు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌ను అభినందించిన ఎమ్మెల్యే



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
స్టేట్ లెవల్ యూత్ జూనియర్ సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2022-23 విభాగంలో ఇల్లెందు పట్టణానికి చెందిన 16వ వార్డుకు చెందిన ధనరాజ్ పాసి కూతురు రోషినిపాసి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం పొందింది. సిద్ధిపేటలో జరిగిన పోటీల్లో సీనియర్స్ విభాగంలో మొదటి బహుమతిగా గోల్డ్ మెడల్, జూనియర్స్ విభాగంలో ద్వితీయ బహుమతిగా సిల్వర్ మెడల్‌ను సాధించింది. రాష్ట్ర స్థాయిలో మంచి స్థానం పొందిన రోషినిపాసిని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. శాలువా కప్పి అభినందించి, మరిన్ని స్థానాల్లో నిలవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గిన్నారపు రవి, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, పాలడుగు రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు పీఆర్సీ అమలు చేయాలి



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
పంచాయతీ కార్మికులకు వెంటనే 30శాతం పీఆర్సీని అమలు చేయాలని ఇఫ్టూ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ యాకూబ్‌షావలి, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ లక్ష్మణ్‌పాసీ డిమాండ్ చేశారు. మంగళవారం ఇఫ్టూ ఆధ్వర్యంలో రేల్లెవాడ, ధనియాలపాడు, పోచారం పంచాయతీ కార్మికుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి హామీ మేరకు కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పుప్రకారం సమానపనికి సమానవేతనం ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేయాలని, ప్రతి ఆదివారం కార్మికులకు సెలవు ఇవ్వాలని, పంచాయతీ గుమస్తాలను బిల్ కలెక్టర్‌గా, కార్యదర్శులకు పదోన్నతి కల్పించాలని తదితర డిమాండ్లతో ఈ నెల 24వ తేదీన పంచాయతీ రాజ్ కమిషనర్ హైదరాబాద్‌లో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధర భాస్కర్, రామకృష్ణ, వెంకన్న, సుమన్, రాము, శ్రీను, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 30వరకు ఓపెన్ స్కూల్ ప్రవేశాలు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అడ్మిషన్ల గడువును ఈ నెల 30 తేదీ వరకు పొడిగించినట్లు ఓపెన్ స్కూల్ నిర్వాహకులు జవహర్ స్కూల్ కరస్పాండెంట్ కోయేటి వెంకటస్వామి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి విద్యార్హత లేకుండా దూరవిద్య ద్వారా 10వ తరగతి, ఇంటర్మీడియేట్ చదవాలని ఆసక్తి ఉన్న వారు ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తిగల వారు ఈనెల 30వ తేదీలోపు 9849602072 నెంబర్‌కు ఫోన్ చేసి మరింత సమాచారం కోసం సంప్రదించాలని పేర్కొన్నారు.

## వ్యవసాయ కూలీలకు కనీస వేతనం ఇవ్వాలి



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
వ్యవసాయ కూలీలకు కనీస వేతనం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన రైతుకూలీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రైతు వేసిన ప్రతి పంట చేతికి రావాలంటూ వ్యవసాయ కూలీల శ్రమ ఎంతో ఉంటుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టానుసారంగా నిత్యావసర, డీజిల్, గ్యాస్, పెట్రోల్ ధరలను పెంచుతూ పోతుందని కానీ రైతు కూలీల వేతనాల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. రైతే రాజు అంటూ ప్రగల్భాలు పలికే ప్రభుత్వాల విధానాలను ఎండగట్టాలని అన్నారు. ప్రతి ఒక్కరికి పోడు పట్టాలు ఇవ్వాలని, ఉపాధి హామీ చట్టంను నిర్వీర్యం చేకుండా పట్టణంలో నివాసం ఉండే వారికి సైతం వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26,27 తేదీలలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం 3వ మహాసభ దుమ్ముగూడెంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాందాస్, వీరభద్రం, సుధాకర్, మెమ్లీ, కౌసల్య, గోప్య, కల్తీ నర్సయ్య, స్వాతి, షరీఫ్ పాల్గొన్నారు.

## నేడు సీఎంపీఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు నియోజకవర్గం పరిధిలోని లబ్దిదారులకు సీఎంపీఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులను బుధవారం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు ఇల్లెందు తహసిల్దార్ కృష్ణవేణి మంగళవారం తెలిపారు. ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో సీఎంపీఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేస్తారని ఆమె తెలిపారు.

# ఇల్లెందు వార్త

## చెకుముఖి విజేతలుగా ప్రయదర్శిని విద్యార్థులు



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
జనవిజ్ఞాన వేదిక, సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముఖి టాలెంట్ టెస్ట్‌లో పట్టణానికి చెందిన ప్రయదర్శిని ఇంగ్లీష్ మీడియమ్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ నెల 18వ తేదీన పాఠశాలల స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ప్రతి పాఠశాల నుంచి మొదటి ముగ్గురు విద్యార్థుల చొప్పున మండలంలోని 19 పాఠశాలలకు చెందిన విద్యార్థులకు సింగరేణి పాఠశాలలో మండల స్థాయి పరీక్షను నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక ఇల్లెందు అధ్యక్షులు ఆర్వపల్లి రాధాకృష్ణ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ టాలెంట్ టెస్ట్‌లో ప్రయదర్శిని పాఠశాలకు చెందిన ఈగ అక్షయ్, సాదీద్, ప్రయత్నలు విజేతలుగా నిలిచారని పాఠశాల కరస్పాండెంట్ వంగపండ్ల మహేందర్ అభినందించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ అంకుశ్‌షావళి బహుమతులను అందజేసి విద్యార్థులను అభినందించారు.

## డయల్ యువర్ ఛైర్మన్ ఫిర్యాదుల పరిశీలన



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
పురపాలకం పరిధిలోని వార్డులలోని సమస్యలను తెలుసుకునేందుకు ఈ నెల 16వ తేదీన నిర్వహించిన డయల్ యువర్ ఛైర్మన్ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతుల పరిష్కారం కోసం నేరుగా మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు స్వయంగా పర్యవేక్షించారు. మంగళవారం డయల్ యువర్ ఛైర్మన్‌కు ఫోన్ చేసి మాట్లాడిన వారి వద్దకు నేరుగా వెళ్లి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమస్యల పరిష్కారంకై భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన వినతులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించడం వల్ల సమస్య తీవ్రత నేరుగా తెలుసుకోవచ్చని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి సమస్యలను పరిష్కరించే దిశగా ముందడుగు వేస్తామని అన్నారు. ప్రజలు ఎటువంటి సమస్యలుగా ప్రతి శుక్రవారం నిర్వహించే డయల్ యువర్ ఛైర్మన్ ద్వారా విన్నవించవచ్చని ప్రజలకు భరోసా కల్పించాలనే నేరుగా పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. హుమతులను అందజేశారు.

## గుంతల రహదారికి మరమ్మత్తులు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
ఇల్లెందు పట్టణంలోని కరెంట్ ఆఫీస్ నుంచి పట్టణంలోని వచ్చే ప్రధాన రహదారి మొత్తం గుంతల మయంగా మారడంతో తాత్కాలిక మరమ్మత్తులను చేపట్టారు. ఈ సందర్భంగా మరమ్మత్తు పనులను, మరియూ ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించే పనులను ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ అంకుశ్‌షావళి, కౌన్సిలర్ జేకే.శ్రీను పరిశీలించారు. నిత్యం వందలాది సంఖ్యలో వాహనాలు తిరుగుతున్న సమయంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే పలు ప్రాంతాల్లో మరమ్మత్తు పనులను చేయించిన పురపాలకం కరెంట్ ఆఫీస్ సమీపంలో గల భారీ గుంతకు మరమ్మత్తులు చేయించారు. పారిశుద్ధ్య కార్మికులతో రహదారికి ఇరువైపులా నాటిన మొక్కల వద్ద ఉన్న పిచ్చిమొక్కలను సైతం తొలగించారు.

....................

# దశాబ్దాల కల నెరవేరిన వేళ

**-గంగారం, తిమ్మాపురం గ్రామాలకు విద్యుత్ వెలుగులు**
**-ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు**



**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**
దశాబ్దాలుగా ఆ రెండు గ్రామాలకు విద్యుత్ వెలుగులు లేక చీకట్లో మగ్గుతూ కాలం వెల్లదీస్తున్నారు. ఎట్టకేలకు ఆయా గ్రామాల్లో నాయకుల, ప్రజల పోరాటంతో, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు కృషితో విద్యుత్ వెలుగులు వెలిగాయి. ఆ రెండు గ్రామాలే మండల పరిధిలోని ఊట్లపల్లి పంచాయతీలోని కొత్తగంగారం, వేదాంతపురం పంచాయతీలోని తిమ్మాపురం గ్రామాలు. విద్యుత్ సమస్యపై మెచ్చా అధికారులు, ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్ళి సమస్యను పరిష్కరించి ఇరు గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం



జరిగింది. మంగళవారం విద్యుత్ సౌకర్యాన్ని ప్రారంభించిన మెచ్చా మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యమని, గిరిజన ప్రజలు సంతోషంగా ఉండటమే నాకు కావాలని, సిఎం కెసిఆర్ సహకారంతో మనకు విద్యుత్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కెసిఆర్కు గిరిజనులపై ఎనలేని ప్రేమ ఉందని అన్నారు. గ్రామంలో అభివృద్ధికి మొదటి అడుగు పడిందని ఇక గ్రామానికి ప్రతీ ఒక్కటి ఏర్పాటు చేస్తానని అన్నారు. త్వరలో మంచినీటి వసతి కూడా కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, వైస్ ఎంపిపి చిట్లూరి ఫణీంద్ర, మోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, సర్పంచ్‌లు సోమిని శివశంకర్ ప్రసాద్, నారం రాజశేఖర్, సాధు జ్యోత్స్నబాయి, ఉప సర్పంచ్‌లు కాశీ కాళాస్త్రి, అల్లూరి హైమావతి, ఎంపిటిసి కె రామకృష్ణ, నాయకులు బిర్రం వెంకటేశ్వరావు, శ్రీనివాసరావు, వెంకన్నబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు చెకుముఖి పోటీలు



**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**
జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థిని, విద్యార్థులు చెకుముఖి పోటీలు నిర్వహించడం జరిగింది. ఇంగ్లీష్ మీడియం విభాగం, ప్రైవేట్ స్కూల్స్ విభాగంలో నిర్వహించిన ఈ పోటీల్లో మైనార్టీ గురుకుల పాఠశాల, ఎ-1 కిడ్స్ విద్యార్థులు ప్రథమ ర్యాంక్ సాధించారు. వీరు జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక కాబడ్డారు. వీరిని ఆయా



పాఠశాలల యాజమాన్యం అభినందించింది. కాగా ఎంఇఓ కృష్ణయ్య మండల స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నర్సింహారావు, మైనార్టీ ప్రిన్సిపాల్ సంగీత, సిఆర్పి ప్రభాకరాచార్యులు, ఎ-1 కిడ్స్ హెచ్ఎం రాధ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోడు భూముల గ్రామసభ



**కామేపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:**
కామేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన పోడు భూముల గ్రామసభ ప్రశాంతంగా విజయవంతంగా ముగిసింది. ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, ఎంపీవో జివిఎస్, సర్పంచ్ రాందాస్‌నాయక్, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్ గ్రామసభలో పోడు భూముల కోసం ధరఖాస్తు చేసుకున్న సాగుదారుల వివరాలు, సర్వే నిర్వహించిన వారి వివరాలను తెలిపారు. అదే విధంగా కొత్రతండాలో కూడా గ్రామ సభ నిర్వహించారు. ధరఖాస్తులు సభలో పాల్గొన్నారు. ఎటువంటి అభ్యంతరాలు హాజరైన వారు తెలియజేయకపోవడంతో సభ ప్రశాంతంగా ముగిసింది. ఈ సభలో ఉప సర్పంచ్ అజ్మీర్ అర్జున్, ఏఈవో బి.జగదీష్, ఫారెస్ట్ అధికారులు, ట్రాన్స్‌కో, అధికారులు, రైతులు అజ్మీర రాజునాయక్, కిషన్, షాపియా, ఎఫ్ఆర్‌సి కమిటీ సభ్యులు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చెకుముకి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**దమ్మపేట, నవంబర్ 22 ప్రభాతవార్త:**
దమ్మపేట ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన మండల స్థాయి చెకుముకి పోటీల్లో పలు పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ పోటీల్లో ఇంగ్లీష్ మీడియం విభాగంలో మల్కారం ఉన్నత పాఠశాల, ప్రభుత్వ తెలుగు మీడియం విభాగంలో దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల విభాగంలో బోటనీ బాలాజీ స్కూల్ విద్యార్తులు ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ మొదటి స్థానంలో నిలిచిన పాఠశాలల విద్యాఉ్థలు జిల్లా స్థాయిలో జరిగే కాంపిటేషన్‌లో పాల్గొంటారని ఎంఇఓ కీసరి లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మస్తాన్ అలీ, జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు కొండలరావు, వల్లబోయిన వెంకటరమణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపురం పంచాయతీ రికార్డులను పరిశీలించిన ఎంపీడీవో గుప్తా

**కామేపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. పంచాయితీకి సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. అదే విధంగా ఎవెన్యూ ప్లాంటేషన్‌లో మొక్కల సంరక్షణ చర్యలను పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు. మొక్కల సంరక్షణ సామాజిక బాధ్యత అన్నారు. మానవాళి మనుగడకు మొక్కలే మూలాధారమన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో అద్దంకి శ్రీరాణి, పంచాయితీ కార్యదర్శి హట్కర్ పార్వతి, ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీర రమేష్ నాయక్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## లక్ష వత్తులతో కార్తీక దీపోత్సవం



**దమ్మపేట, నవంబర్ 22 ప్రభాతవార్త:**
కార్తీక మాస పర్వదినం పురస్కరించుకొని దమ్మపేటలో గల శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయంలో వైభవోపేతంగా లక్ష ఒత్తులతో కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఆలయానికి చేరుకున్న భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున సోమవారం రాత్రి దీపోత్సవంలో పాల్గొన్నారు. దీపకాంతుల వెలుగుల్లో ఆలయం శివనామ స్మరణతో మారుమ్రోగింది. లక్ష ఒత్తులు వెలిగించి స్వామివారికి పూజలు చేశారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి



**దమ్మపేట, నవంబర్ 22 ప్రభాతవార్త:**
ప్రజలకు సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తతపై అవగాహన కల్పించాలని జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు ఆరోగ్య సిబ్బందిని కోరారు. మంగళవారం మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో పల్లె దవాఖానాను ఆయన సందర్శించారు. ఇటీవల అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఈ ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. పల్లె దవాఖానాలో రికార్డులు పరిశీలించి సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతీఒక్క పేషెంట్‌ను శ్రద్ధగా చూడాలని, వ్యాధులపట్ల జాగ్రత్తలు తెలియజేయాలని, మందుల కొరత ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాసాని నాగప్రసాద్, కుంపటి వేణు, ఎంపిటిసి, సర్పంచ్, ఉప సర్పంచ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన విద్యా విదానం రద్దు చేయాలి



**దమ్మపేట, నవంబర్ 22 ప్రభాతవార్త:**
డిసెంబర్ 13 నుండి 16వరకూ జరిగే ఎస్ఎఫ్ఐ 17వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గార్లపాటి పవన్ పిలుపునిచ్చారు. మంగళవారం దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో పవన్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్శిటీలో జరిగే మహాసభలు జయప్రదం చేయాలని అన్నారు. ఈ మహాసభల్లో కేంద్ర, రాష్ట్రాల్లో విద్యా రంగంపై చర్చ జరుగుతుందని అన్నారు. అదే విధంగా కేంద్రం తీసుకువచ్చిన నూతన విద్య విధానం తక్షణమే రద్దు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను, ఫీజ్ రియాంబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాదెపాడు చెరువు కట్టపై బిటి రోడ్డుకు రూ. 2 కోట్లు మంజూరు



**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 22**

ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురుచూడక తాను చేయాలనుకునే మంచి పనిని ధృడసంకల్పంతో ప్రయత్నిస్తే ఏదైనా సాధించవచ్చునే నానుడి ప్రకారం ఓ సామాజిక కార్యకర్త చేసిన కృషి ఫలితమే ఈ ప్రాంతంలో పలు అభివృద్ధి పనులకు నిదర్శనంగా చెప్పవచ్చు. స్తానికంగా ప్రజాసమస్యలను అవగాహన చేసుకుని తన వంతు సమాజానికి ఏదైనా మేలు చేద్దామనే సంకల్పంతో తాను ఒంటరిగా చేసిన ప్రయత్నాల పలితమే ఈనాడు ఈ ప్రాంతంలో పలు అభివృద్ధి పనులకు తార్కాణంగా నిలుస్తున్నాయి. గాదెపాడుకు చెందిన సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ గాదెపాడుకు వెళ్లే చెరువుకట్టపై రూ. 2 కోట్లతో బిటి రోడ్డు నిర్మాణానికి నిదులు మంజూరైనట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి గిరిజనసంక్షేమ శాఖకు రోడ్డు నిర్మాణం కోసం పలుమార్లు దరఖాస్తులు చేయగా బిటి రోడ్డు నిర్మాణానికి నిదులు మంజూరి చేసినట్లు చెప్పారు. గాంధీనగర్ రైల్వేస్టేషన్‌ను మార్చి 2 కిమీ దూరంలో ఉన్న చర్లపల్లి వద్ద ఏర్పాటుచేసేందుకు రైల్వేశాఖ ప్రయత్నిన్తుందని స్టేషన్ మార్పుతో ప్రయాణ ీకులకు అసౌక ర్యంగా ఉంటుంద న్నారు. ప్రజా అవసరాలను గుర్తించి రైల్వే శాఖ గాంధీనగరంలోనే రైల్వేస్టేషన్ ఉండే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి సంబందించి పలుమార్లు రైల్వే శాఖ ఉన్నతాధికారులను కలసి వివరించినట్లు పేర్కొన్నారు.

## డిఐఇ కారేపల్లి కళాశాల ఆకస్మిక తనిఖీ



**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 22**

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాదికారి కె. రవిబాబు మంగళవారం కారేపల్లిలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేసారు. కళాశాలలో సిబ్బంది, విద్యార్థుల హాజరు పట్టికలతో టీచింగ్‌డైరీలను కూడా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బోధనా పద్దతులు ఎలా ఉన్నాయో ఎలా నేర్చుకోవాలో ఏ విధంగా అత్యధిక మార్కులు సాధించాలో చెప్పారు. ఈ సందర్బంగా ప్రబుత్వ కళాశాలలో నీట్, ఎంసెట్, తదితర పోటీ పరీక్షలకు అధ్యాపక సిబ్బంది ఇస్తున్న శిక్షణను వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయ సిబ్బంది గత ఏడాది చేసిన కృషి ఫలితంగా విద్యార్థులు అనేక ఇంజనీరింగ్, మెడికల్ సీట్లు సంపాదించారని తెలిపారు. కళాశాల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. అదేవిధంగా ఒకేషనల్ గ్రూపులకు సంబందించి లాబ్‌లను పరిశీలించటంతోపాటు మెకానికల్ గ్రూపుకు చెందిన రోబోటిక్ లాబ్, కంప్యూటర్స్ మోడల్ రోబోట్‌లను చూసి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. లాబ్‌లో ఉన్న విద్యార్థులను వారి పరిజ్ఞానాన్ని ప్రశ్నించి ఇచ్చిన సమాదానాల పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. అనంతరం అధ్యాపకులచే ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి ఉత్తమ ఫలితాల సాదనకు తీసుకోవాల్సిన చర్యల గురించి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయంలో రుద్రాభిషేకం మహా లింగార్చన

**వైరా,నవంబర్22,ప్రభాతవార్త:**

వైరా పాత శివాలయం కార్తీక పౌర్ణమి భక్తజన జ్యోతి కాంతులతో మెరిసిపోయింది. వైరా శ్రీరాజరాజేశవ్వరి సమేత శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శివనామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు పూలతో అలంకరించి మహాలింగార్చన నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో మంగళవారం పూజలు నిర్వహించి సహస్ర దీపోత్సవంలో పాల్గొన్నారు. ఆలయంలో భక్తజన సంద్రోహంతో నిండిపోయింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కాంతులతో ఆలయం ఎంతో శోభనం



సంతరించుకుంది. దీపారాధన, మహా లింగార్చన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. నెలరోజులు భక్తులు గోత్రనామాలతో పూజలు నిర్వహించి శివునికి పాత్రులయ్యారు. రుద్రాభిషేకంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు



నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి భక్తులు అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు కేతముక్కల సురేష్‌శర్మ ఆధ్వర్యంలో నెలరోజుల కార్తీకమాస పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన అధికారులు

**వైరా,నవంబర్21,ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న బోజనం విషయంలో జాయింట్ రివ్యూ మిషన్ కమిటీ విజయభాస్కర్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పథకం అమలు తీరు పరిశీలించింది. కమిటీ సభ్యులు భూపేంద్రకుమార్, లక్ష్మణ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర డైరెక్టర్ ఎస్ఎస్ఎస్.ప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, మండల విద్యాశాఖ అధికారి కె.వెంకటేశ్వర్లు పరిశీలించారు.భోజనం తీరు తెన్నులు, రికార్డుల నిర్వహణ, బియ్యం, ఇతర సరుకులు, స్టాక్‌ను పరిశీలించారు. ఎంఈవో కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకం వలన విద్యార్థుల హాజరు పెరుగుతుందని తెలియజేశారు. విద్యార్థుల్లో పోషకాహార లోపం నివారించడానికి ఎండిఎం భోజనం, వారానికి మూడుసార్లు ఇస్తున్న గుడ్డు దోహదపడుతుందని తెలిపారు. కమిటీ వారు పాఠశాలలోని విద్యార్థినిలను భోజనం గురించి ప్రశ్నించగా విద్యార్థినిలు సంతృప్తిని వ్యక్తం చేశారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శాంతకుమారి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుని స్వప్న పాఠశాలలో జరుగుతున్న భోజన పథకం గురించి వివరించారు. ప్రతిరోజు పరిశుభ్రంగా పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు చక్కని భోజనాన్ని అందించాలని ఎండిఎం ఏజెన్సీని ఆదేశించారు. అన్ని ధరలు పెరిగినందున కుకింగ్ కాస్ట్ కూడా పెంచాలని, గౌరవ వేతనం కూడా పెంచినట్లయితే ఇంకా విద్యార్థులకు సమర్థవంతంగా వండి వడ్డించగలమని తెలియచేశారు. ఎండిఎం నిర్వహణ ఖర్చు అయిన డబ్బులను నెలనెలా ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలని కమిటీని కోరారు. కమిటీ వారు అన్ని విషయాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.

## వార్త జర్నలిస్ట్ రమేష్‌కు సన్మానం

**కామేపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో రైతు నేస్తం పురస్కార గ్రహీత ప్రముఖ సామాజిక వేత్త, వార్త సీనియర్ జర్నలిస్ట్ చిలుముల రమేష్‌ను మంగళవారం ఘనంగా సన్మానించి సేవలను కొనియాడారు. సామాజిక సేవా కార్యకర్తలు పాటి బండ్ల ప్రసాద్, ఆలోత్ శివ, జర్పుల రమేష్ శాలువా కప్పి సత్కరిం చారు.సేవలకు గుర్తింపుగా కృషి వలునికి అరుదైన గౌరవం లభించడం గర్వకారణం అన్నారు.సమాజ అభివృద్ధిలో, ప్రజలను చైతన్యవంతం చేయ డంలో మరింతగాకృషిచేసిఉన్నతశిఖరాలను ఆధిరోహించాలని ఆకాంక్షించారు.






## కోటిలింగాల ఆలయంలో హుండీ చోరీ

**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 22**



సింగరేణి మండలం పోలంపల్లి పంచాయతీ పరిధిలో గల కోటిలింగాల దేవాలయంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హుండీ పగులగొట్టి కానుకలను దోచుకెళ్లారు. ప్రధాన పండుగలలో ఈ ఆలయానికి భక్తులు బారీ సంఖ్యలో వస్తుంటారు. ప్రధానంగా మహాశివరాత్రి రోజున ఆలయానికి వచ్చి ప్రత్యేకపూజలు నిర్వహిస్తుంటారు. హుండీ చోరి విషయం కమిటి సభ్యులు మంగళవారం గుర్తించారు.

## వంద దళిత బంధు యూనిట్లు కేటాయింపు పట్ల హర్షం

**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 22**



మండలానికి దళితబంధు యూనిట్లు వంద కేటాయించటం పట్ల మండల తెరాస ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల హర్షం వ్యక్తం చేసారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే రాములు నాయక్ పారదర్శకంగా వంద యూనిట్లు అందజేయడం సంతోషకరమైన విషయమన్నారు. రాజకీయాలకు అతీతంగా దళితబంధు లబ్దిదారులను ఎంపిక చేయడం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. తెరాసను బలోపేతం చేసే క్రమంలో క్షేత్రస్థాయిలో పనిచేసే పార్టీ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఇతర పార్టీలకు చెందిన వారికి దళిత బంధు యూనిట్లు కేటాయించటం ఎంఎల్‌ఏ ఔదార్యానికి నిదర్శమని చెప్పారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో అష్టోత్తర కలశాభిషేకం



**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 22**

కారేపల్లిలో గల పెద్దమ్మతల్లి ఆలయంలో మంగళవారం కార్తీక మాసం చివరిరోజు అష్టోత్తర కలశాభిషేకాన్ని అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఉదయాన్నే మహిళలు భారీ సంఖ్యలో బిందెలతో నీళ్ల తీసుకవచ్చి ఆలయ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న క్రమంలో కలశాభిషేకం నిర్వహించారు. నిర్వాహకులు మండెపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆలయ నిర్వాహక కమిటి సభ్యులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. ఆయలానికి వచ్చిన భక్తులకు తీర్దప్రసాదాలు అందజేసారు.

## సబ్ రిజిస్ట్రార్‌కు వినతి



**వైరా,నవంబర్22,ప్రభాతవార్త:**

వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి మున్సిపాలిటీ 10వ వార్డు ప్రజలు వచ్చి సబ్ రిజిస్ట్రార్‌తో మాట్లాడి గ్రామపంచాయతీ పాత పర్మిషన్‌ల పేరుతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న అన్ని రిజిస్ట్రేషన్‌లపై పోలీసులు ద్వారా విచారణ జరిపించాలని, అలాంటి అక్రమ రిజిస్ట్రేషన్‌లను నిర్ధారణ అయితే వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. దానికి సానుకూలంగా స్పందించిన రిజిస్ట్రార్ పాత వైరా మేజర్ గ్రామపంచాయతీ పేరుతో ధృవపత్రాల ద్వారా వేలాదిగా రిజిస్ట్రేషన్‌లు జరిగాయని, వాటన్నింటి సమగ్రంగా పోలీసులు ద్వారా విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నాటి హనుమంతరావు, దొంతబోయిన చింతయ్య, షేక్ సైదులు, పూర్ణకంటి లక్ష్మయ్య, బొల్లెపోగు శ్రీను, ప్రభుదాస్, మేరుగు ప్రసాద్, తుడుం రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోండి

## శివాలయంలో ఎమ్మెల్యే సండ్ర ప్రత్యేక పూజలు...

*కల్లూరు, నవంబర్ 22, ప్రభాతవార్త*

తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (డిఆర్‌డిఏ) ఆధ్వర్యంలో మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ, డీఆర్డిఓ యం. విద్యాచందన, బి. దర్గయ్య, ఏపిఎం యం. వెంకట రామారావు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ వెంకట్రావమ్మ, సర్పంచ్ పెద్దబోయిన కృష్ణవేణి, ఎంపిటిసి బుర్రి భవాని, ఎంపిపి బీరవల్లి రఘు, పెద్దబోయిన మల్లేశ్వరరావు, తహశీల్దార్ బాజ్జి ప్రసాద్, ఎఈఓ దీక్షిత, రైతు సమన్వయ సమితి నాయకులు లక్కినేని రఘు, పి. చంద్రరావు,



డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, డిసిసిబి కల్లూరు చైర్మన్ బి. లక్ష్మణరావు, మండల కోఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్ పెద్దబోయిన నారాయణరావు, మల్లికా గ్రామ సమాఖ్య కొనుగోలు కమిటీ సభ్యులు పెద్దబోయిన రామలక్ష్మి, ప్రజాప్రతినిధులు తదితరులు హాజరయ్యారు. అలాగే లక్ష్మీపురం, కొర్లగూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకట్రామారావు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ వెంకయ్య, గ్రామ సమైక్య స్వర్ణ భారతి,



కొనుగోలు కమిటి ఎం. కోటేశ్వరమ్మ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పుల్లయ్య బంజర్ కాశ్మీర మహదేవ క్షేత్రంలో ఎమ్మెల్యే సండ్ర ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ ఎస్వీడి ప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్రను పూర్ణకుంభంతో ఎదురేగి మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి, అర్చన, అభిషేకాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

# శ్రీ కాశ్మీర మహాక్షేత్ర శివాలయంలో అన్నాభిషేకం

## - ఐదు వేల ప్రమిదలతో శివలింగాకారం ఏర్పాటు

*కల్లూరు, నవంబర్ 22, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పుల్లయ్య బంజర్‌లోగల శ్రీ కాశ్మీర మహాక్షేత్ర శివాలయం



(అప్పయ్యస్వామి ఆలయం)లో మంగళవారం



ఆలయ కమిటి ఈఓ ఎస్‌విడి. ప్రసాద్ ఆధ్వర్యంలో 108 కేజీల బియ్యంతో అన్నాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా సుమారు 3 వేల మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మారేడు ఆకులతో లక్ష బిల్వపత్రాల పూజలు నిర్వహించారు. అప్పయ్యస్వామి ఆలయంలో శివయ్యకు ముఖ కవచములను జాబిశెట్టి శ్రీనివాసరావు దంపతులు బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో 5వేల ప్రమిదలతో శివలింగాకారంలో జ్యోతులు వెలిగించారు. ఈ కార్యక్రమంలో సుమారు 2 వేల మంది మహిళలు పాల్గొన్నారు. ఈ



కార్యక్రమంలో ఆలయ అర్చకులు సురేష్ శర్మ, గ్రామ పెద్దలు పెద్దబోయిన నారాయణరావు, పెద్దబోయిన మల్లేశ్వరరావు, వాసిని నారాయణరావు, పురం వెంకటేశ్వరరావు, కాకిత రామారావు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యవంతులుగా తీర్చిదిద్దడంలో జన విజ్ఞాన వేదిక కృషి అభినందనీయం

*పెనుబల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త*

జన విజ్ఞాన కమిటి పెనుబల్లి మండల కమిటి ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని వియం. బంజర్ జట్పీహెచ్ఎస్ పాఠశాలలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్‌కు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు హెచ్ఎం బండి నరసింహారావు బహుమతి ప్రధానం చేశారు. సైన్స్ పట్ల విద్యార్థులు ఆశక్తిని పెంపొందిస్తూ, శాస్త్రీయ దృక్పథాన్ని అలవాటు చేస్తూ, సమాజంలోని మూఢ నమ్మకాలను, అంధ విశ్వాసాలను రూపు మాపి, భావి భారత పౌరులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దేందుకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని అభినందించారు. ఈ పరీక్షలలో తెలుగు



మీడియం నుండి జట్పీహెచ్ఎస్-కుప్పెనకుంట్లకు ప్రథమ బహుమతి, జట్పీహెచ్ఎస్-లంకపల్లికి ద్వితీయ బహుమతి, జట్పీహెచ్ఎస్-చింతగూడెంకు తృతీయ బహుమతి, అలాగే ఇంగ్లీష్ మీడియం నుంచి తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్-టేకులపల్లికి ప్రథమ బహుమతి, ఎంజెపిటిబిసి గర్ల్స్- సత్తుపల్లికి ద్వితీయ బహుమతి, ఎంజెపిటిబిసి గర్ల్స్-లంకపల్లికి తృతీయ బహుమతి లభించాయి. అలాగే ప్రైవేట్ పాఠశాలల నుండి అరుణోదయ మెరిట్ స్కూల్‌కు ప్రథమ బహుమతి, లక్ష్య టాలెంట్ స్కూల్‌కు ద్వితీయ బహుమతి లభించాయి. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల బాధ్యులు వి.వి. రామారావు, కె. విష్ణువర్ధన్‌రెడ్డి, చల్లా వెంకటేశ్వరరావు, జి. వీరాస్వామి, బండి రాము, టి. వందనం, బి. శ్రీనివాసరావులతో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామసభల్లో ఫారెస్ట్ అధికారుల జోక్యం వద్దు

### - సర్వే చేసిన భూములన్నింటికి పట్టాలివ్వాలి...



*పెనుబల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త*

పోడు భూములకు పట్టాలిచ్చేందుకు జరుగుతున్న గ్రామసభల్లో ఫారెస్ట్ అధికారులు జోక్యం చేసుకోవద్దని, సర్వే చేసిన ప్రతి ఎకరానికి పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని భవన్నపాలెం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామి ప్రకారం పట్టాలివ్వాలని, సర్వే తరువాత జరుగుతున్న గ్రామ సభల్లో ఫారెస్ట అధికారులు గిరిజనులను, ఇతర పేదలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, గ్రామసభలు పారదర్శకంగా నిర్వహించాలని, తీర్మానాలలో ఫారెస్ట్ అధికారులు జోక్యం చేసుకోవద్దని కోరారు. పోడు సమస్యలు పరిష్కరించకపోతే సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గాయం తిరుపతిరావు, చిమట విశ్వనాథం, కుంజా రాములు, ప్రసాద్, పదం వెంకటేశ్వర్లు, ఆదినారాయణ పాల్గొన్నారు.

## మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్



*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 22*

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో తల్లాడ మండలంలోని ప్రభుత్వ, ప్రవేటు ఉన్నత పాఠశాలల 8,9,10 తరగతుల విద్యార్ధులకు మండల స్తాయి చెకుముకి టాలెంటు టెస్ట్‌ను మండల విద్యాశాఖాధికారి దామోదర ప్రసాద్ ఆద్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక టాలెంటు టెస్ట్ నిర్వాహకులు మాదినేని నరసింహారావు, కోటగిరి ప్రవీణ్, ఉపాధ్యాయులు పి. నాగేశ్వరరావు, దగ్గుల కమలాకర్‌రెడ్డి, షేక్ మదర్, సైదులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల తెలుగు మీడియం విభాగంలో తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత స్తానం ప్రథమ స్తానం, ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ మీడియం విభాగంలో కుర్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్తానం, ప్రవేటు పాఠశాల విభాగంలో ప్రథమ స్తానం బాల భారతి విద్యాలయం పొందారన్నారు. ఈ పాఠశాలలు ఈనెల 27న ఖమ్మంలో జరిగే జిల్లా స్తాయి చెకుముకి టాలెంటు టెస్ట్‌లో పాల్గొంటాయని చెప్పారు.

# ఆహార ధాన్యాల ఉత్పత్తిలో సత్తుపల్లి ఆదర్శం : ఎమ్మెల్యే సండ్ర

*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 22*

జిల్లాలోనే సత్తుపల్లి నియోజకవర్గం ఆహార దాన్యాలను ఉత్పత్తి చేయడంలో ఆదర్శంగా నిలిచిందని ఎంఎల్ఏ సండ్ర వెంకట వీరయ్య కొనియాడారు. మంగళవారం తల్లాడ, అంజనాపురంలలో జాయింట్ కలెక్టర్ మధుసూధన్, డిఆర్‌డిఓ విద్యాచందన, డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావుతో కలసి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం రైతుపండించిన దాన్యాన్ని కొనుగోలు చేయ డమే దే ్యయంగా పెట్టుకుని కొనుగోలు కే ంద్రాలకు శ్రీకా రం చుట్టగా కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఐ ద్వారా దాన్యం కొనుగోలు కేంద్రాలనుఏర్పాటుచేయకుండా నిరాకరించిం దని తద్వారా కెసిఆర్ రైతుల సంక్షేమాన్ని



దృష్టిలో ఉంచుకుని బిజెపికి బుద్ది చెపే ్రవిధంగా పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు శ్రీకారం చుట్టిందని గుర్తు చేసారు తెలంగాణాలోని అన్ని వర్గాల ప్రజలకు ఏదో



ఒక రకంగా సహాయపడుతుందని అలాంటి ప్రబుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఎంఎల్ఏ,. జాయింట్ ు కలెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ శ్రీలత, ఎండివో రవీంద్రా ు ండ్డి, జడ్పీటిసి డి ప్రమీల, ఆర్ వీరమోహన్‌రెడ్డి, డి వెంకట్‌లాల్, ఎన్ వెంకట్, డి భద్రరాజు, ఎవో ఎండి తాజుద్దీన్, ఎపిఎం శ్రీనివాస్, ఎపివో కోటయ్య, పెరిక నాగేశ్వరరావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, ముఫ్వా మురళీ, కేతినేని చలపతి, రేగళ్ల సత్యం, డైరక్టర్లు గోవిందు శ్రీను, రాజశేఖర్‌రెడ్డి, సిసి సుభద్ర, సిఇఓ నాగబాబు, దిరిశాల దాసురావు

# రాజకీయాలను పక్కనపెట్టి సంఘ అభివృద్ధికి పాటుపడండి

## కార్పొరేటర్ దొర్నెపల్లి శ్వేత ముదిరాజ్

*తిరుమలాయపాలెం,నవంబర్ 22, ప్రభాతవార్త :*



గ్రామాలలో రాజకీయాలను పక్కనపెట్టి ముదిరాజ్ సంఘం అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని ఖమ్మం నగర 58 కార్పోరేటర్ దోరేపల్లి శ్వేత ముదిరాజ్ పేర్కొన్నారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా సోమవారం రాత్రి మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో ముధిరాజులు ఏర్పాటు చేసిన ముదిరాజ్ జెండా ఆవిష్కరణకు ముఖ్య అతిధిగా హాజరైన శ్వేత ముదిరాజ్‌కు పిండిప్రోలు వేదుల చెరువు గ్రామ ముదిరాజ్ సంఘం ఆద్వర్యంలో ఘన స్వాగతం పలికి మొదట గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి జెండాని ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో టంకటి సీమెన్ ముదిరాజ్ అధ్యక్షతనలో ఆమె మాట్లాడుతూ... ముదిరాజులంతా పార్టీలకతీతంగా ఐక్యంగా ముఖ్యంగా ఉండి ముదిరాజ్ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని గ్రామాల్లో ఏలాంటి వివాదాలకు తావు లేకుండా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఉండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రావాల్సిన రాయితీలను, హక్కులను సాధజంచుకోవాలని ఆమె కోరారు. ముదిరాజు బిడ్డలను ఉన్నత చదువులు చదివించి వారి జీవన విధానాన్ని మార్చాలని ఆమె అన్నారు. పిండిప్రోలు, ముదిరాజులకు సొసైటీ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఇచ్చారు. బీసీ-డీ నుండి బీసీ-ఏకు మార్చేందుకు స్దానిక ప్రజా ప్రజలతో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు ఎంపీటసీ పులిగుజ్జు వెంకటేశ్వర్లు, రామనబోయిన రవి, రామనబోయిన వెంకటేశ్వర్లు, పులంగుజ్జు వెంకటస్వామి, మేకల సత్యనారాయణ, టేంకటి సీమోన్, మేకల చంద్రశేఖర్, పులుగుజ్జు మహేస్, పులుగుజ్జు సిద్దయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజయలక్ష్మీకి విద్యాసేవ పురస్కార్ అవార్డు

*నేలకొండపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి లోని గౌతమ్ కాన్సెప్ట్ పాఠశాల నందు తెలుగు ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న జి.విజయలక్ష్మీకి విద్యాసేవ పురస్కార్ అవార్డు దక్కింది. ఈ మేరకు గత ఆదివారం ఖమ్మంలోని టిఎన్‌జివో ఫంక్షన్‌హల్ నందు తెలంగాణ ప్రయివేట్ టీచర్స్ ఫోరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు, మాజీ డిప్యూటీ సిఎం తాటికొండ రాజయ్య చేతులు మీదుగా ప్రయివేట్ ఉపాధ్యాయురాలు జి.విజయలక్ష్మీకి అవార్డు ప్రధానం చేసారు. ఈ సందర్భంగా విజయలక్ష్మీ దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అవార్డు గ్రహీత జి.విజయలక్ష్మీ గత పదిహేనేళ్ళుగా నేలకొండపల్లి లోని గౌతమ్ కాన్సెప్ట్ పాఠశాల నందు పని చేస్తున్నారు. విద్యాసేవ పురస్కారం అవార్డు తనకు దక్కడం పట్ల ఉపాధ్యాయురాలు విజయలక్ష్మీ సంతోషం వ్యక్తం చేసారు. ఉపాధ్యాయురాలు విజయలక్ష్మీకి అవార్డు లభించడం పట్ల పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు షబ్బీర్‌అలీ, జిల్లా నాయకులు రామారావు, బచ్చలకూరి సాగర్, గౌతమ్ కాన్సెప్ట్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కనపర్తి నాగేశ్వరరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీల్లో టాపర్‌గా నిలిచిన గౌతమీ విద్యానికేతన్

*నెక్కొండ, నవంబర్ 22, ప్రభాతవార్త*



చెకుముఖి సైన్సు స ంబురాల్లో భాగంగా మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి సైన్స్‌టాలెంట్ టెస్ట్ పోటీల్లో నెక్కొండ గౌతమీ విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు టాపర్‌గా నిలిచారు.జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో మండల స్థాయిలో గౌతమీ విద్యానికేతన్‌కు చెందిన విద్యార్థులు బీ.వరప్రసాద్, బి.సహజల్ యోధన్ శాస్త్రి, ఎం.సాహితిలు ప్రతిభ చాటారు.ఎనిమిది, తొమ్మిది, పది తరగతులకు చెందిన ఈ విద్యార్థి బృందం మండలములో టాపర్‌గా నిలదొక్కుకుని ఈ నెల 27న జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో మండలం నుంచి తమ పాఠశాల పక్షాన పాల్గొంటారని గౌతమీ విద్యానికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ అనంతుల మరళీధర్, ప్రిన్సిపాల్ కల్పనలు తెలిపారు.ప్రతిభచాటిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్లు మధుకర్ రెడ్డి, అజయ్ కుమార్, దయాకర్, టాలెంట్ టెస్ట్ మండల కన్వీనర్, అప్పలరావుపేట హైస్కూల్ హెచ్‌ఎం శ్రవణ్ కుమార్, నెక్కొండ హైస్కూల్ హెచ్‌ఎం రంగారావు, పెద్దకొర్పోలు హైస్కూల్ హెచ్‌ఎం విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి నృత్యంలో బాలాజీ టెక్నో ఉత్తమ ప్రతిభ

*నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త*

చదువుతో పాటు కళా రంగాల్లో సైతం అత్యంత ప్రతిభను కనబరుస్తున్న తమ పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులను చూస్తే తనకేంతో గర్వంగా ఉందని బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ అండ్రు రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అన్నారు.బాలాజీ టెక్నో స్కూల్లో 8వ తరగతి చదువుతున్న ఎ.శివనందిని కూచిపూడి నృత ్యంలో తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించి ఈ నెల 19, 20 ,21 తేదీలలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్నవరంలో జరిగిన సనాతన కల్చరల్ ఆర్గనైజేషన్ నిర్వహించిన ్ నృత్యోత్సవాల్లో పశంసలు అందుకొని గోల్డ్ మెడల్ , ప్రశంస పత్రాలను అందుకున్నది.ఈ నెల 13న వరంగల్‌లో వీనస్ జువెలర్స్ వారు నిర్వహించిన క్లాసికల్ డాన్స్ కాంపీటీషన్‌లో పాల్గొని మొదటి బహుమతిని అందుకుంది.ఈ సందర్భంగా ఏ.శివనందిని అభినందన సభ ఏర్పాటు చేసి చైర్మన్ సన్మానించడ ం జరిగింది.తమకు అన్ని విధాల సహకరిస్తున్న శివనందిని తల్లిదండ్రులను అభినందిం చారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజే ంద్రప్రసాద్ మాట్లాడుతూ బాలాజీ టెక్నో స్కూల్లో చదువుతో పాటు చిత్రలేఖనం, గానము, ఉపన్యాస ంలో మంచి తర్ఫీదును ఇస్తూ, విద్యార్థులసర్వతోముఖాభివృద్ధికోసంకృషిచేస్తున్నామని పేర్కొన్నారు.

# ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన



*కొత్తగూడెం, నవంబర్ 22 - ప్రభాతవార్త:*

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక సీఈఆర్ క్లబ్‌లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు., మాత రిసర్చ్ ఇనిస్టిట్యూయ్ ఆఫ్ ఆయుర్వేద హైదరాబాద్ డాక్టర్ విశ్వనాథమహర్షి పాల్గొని వైద్య పరీక్షలు చేసి 30 మంది కార్మికులకు సూచనలు, సలహాలు చేశారు. వారికి మందులను అందించారు.




# విద్యార్థులు శాస్త్రీయ దృక్పదంతో ఆలోచించాలి



*నేలకొండపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:*

విద్యార్దులు శాస్త్రీయ దృక్పదంతో ఆలోచించాలని నేలకొండపలి ్ల మండల జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు సిహెచ్.భాస్కరరెడ్డి వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్ ్ల లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్దులకు చెకుముఖి ప్రతిభా పరీక్షను విజయవంతంగా నిర్వహించారు. ఈ పరీక్షలలో ఇంగ్లీష్ మీడియంకు చెందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా జెడ్పీఎస్ఎస్ ఆరెగూడెం, నేలకొండపలి ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సింగారెడ్డిపాలెం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్దులు విజేతలుగా గెలుపొందారు. అలాగే, తెలుగు మీడియాంకు చెందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా పైనంపల్లి జెడ్పీఎస్ఎస్, చెరువుమాధారం జెడ్పీఎస్ఎస్, చెన్నారం జెడ్పీఎస్ఎస్‌లకు చెందిన విద్యార్దులు గెలుపొందారు. అంతేకాక, ప్రయివేట్ పాఠశాలలకు చెందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా నేలకొండపల్లికి చెందిన గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్, చెరువుమాధారంకు చెందిన చైతన్య భారతి విద్యాలయం, కొత్తకొత్తూరుకు చెందిన ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌లకు చెందిన విద్యార్దులు విజేతలుగా గెలుపొందారు. విజేతలైన విద్యార్దులకు నేలకొండపలి ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.లక్ష్మీ, జనవిజ్ఞా న వేదిక మ ప్రధాన కార్యదర్శి సుంతరమోని నాగార్జున బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదికభాద్యులు ఇ.వెంకటేశ్వ ర్లు, ఉపాధ్యాయులు ఎన్.జయరాజు, మంగేశ్వరీ పాల్గొన్నారు.

# ఎన్.సి.డి కిట్లను సద్వినియోగం చేసుకోండి



*నేలకొండపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:*

ఎన్.సి.డి కిట్లను షుగర్, బిపి రోగులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపలి ్ల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సిహెచ్.మణిధీప్ వెల్లడించారు. మంగళవారం బైరవునిపలి ్ల గ్రామం లోని పంచాయతీ కార్యాలయం నందు నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో షుగర్, బిపి రోగులకు అవసరమైన ఎన్.సి.డి కిట్లను ఆగ్రామ సర్పంచ్ పెద్దపాక గురవమ్మ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సిహెచ్. మణిధీప్ మాట్లాడుతూ గ్రామాలలో షుగర్, బిపి మందులు వాడుతున్న వారికి నెలకు సరిపడా మందులను ఆశ కార్యకర్తల ద్వారా కిట్లలలో వేసి అందచేస్తున్నట్లు ఆయన చెప్పారు. షుగర్, బిపి వ్యాధులను అదుపుల ఉంచుకోకపోతే కలిగే నష్టాలను ఆయన వివరించి చెప్పి పలు సూచనలతో ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది బి.వీరన్న, ఎస్.చంద్రశేఖర్, హెచ్ఇవోలు ఏడుకొండలు, తిరపతమ్మ, సూపర్‌వైజర్స్, ఏఎన్ఎంలు స్వాతి, ఆశలు భాగ్యలక్ష్మీ, త్రివేణి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రేంజర్ హత్య సరైంది కాదు

*కొత్తగూడెం, నవంబర్ 22 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ మండలం బెండాలపాడు శివారు ఎర్రబోరు గ్రామ పరిధిలో జరిగిన పోడు వివాదంలో అటవీశాఖ అధికారి శ్రీనివాసరావు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఆయన మృతి పట్ల సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌ఫాషా సంతాపం తెలిపారు. పోడు సమస్య ఎంత ఉన్నప్పటికీ హత్యలకు పూనుకోవడం సరి కాదని, పరస్పర దాడులు, హత్యలు పోడు సమస్యకు పరిష్కారం చూపవని పేర్కొన్నారు. ఎలాంటి దుర్ఘటనలు జరగకుండా పోడు రైతులు అటవీ అధికారుల

